ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 04-05- 2026 సంపుటి: 17, సంచిక: 32, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు

యాదగిరిగుట్ట, మే 3 : వేసవి సెలవులు, ఆదివారం కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. సుమారు 40వేల మంది భక్తులు స్వయంభువులను దర్శించుకోగా, ప్రత్యేక దర్శనానికి గంట సమయం, ధర్మదర్శనానికి 2గంటల సమయం పట్టింది. ప్రధానాలయం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, ప్రసాద టికెట్ కౌంటర్లు, విక్రయశాలల వద్ద భక్తుల సందడి నెలకొంది. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.41,81,364 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం ఈవో జే.భవానీశంకర్ తెలిపారు.

## ప్రతి న్యాయబద్ధమైన
# దరఖాస్తును పరిష్కరిస్తాం



- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మద్దతు ధరకు పంటల కొనుగోలు- రైతు భరోసా, రుణమాఫీ -- రైతు సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు పంపిణీ- కూసుమంచిలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో పాల్గొన్న మంత్రి పొంగులేటి.

పాలేరు మే 03( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలోని ఆదివారం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికారులను పంపించి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల వద్దకే పాలన తీసుకెళ్తున్నామని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా దరఖాస్తులు స్వీకరించి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. గత 2.4 సంవత్సరాల్లో పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశామని, వాటిని మరింత ప్రజలకు చేరువ చేయడానికి 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక చేపట్టామని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్‌లో 10 నుంచి 12 గ్రామాలను ఏర్పాటు చేసి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును పార్టీలకతీతంగా పరిష్కరిస్తామని, కొన్ని దరఖాస్తులను ఇక్కడే పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. సాదా బైనామా, భూమి రికార్డు సమస్యలు, నిషేధిత జాబితా సమస్యలు వంటి వాటికి శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి ప్రజా దర్బార్‌లో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులే అధికంగా వస్తున్నాయని, గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ ప్రభుత్వం

తరువాయి 2వ పేజీలో...

## మల్హర్ మండలానికి రూ. 1.60 కోట్ల నిధులు

### మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు...


మల్హర్, మే 03 ప్రజాకలం ప్రతినిధి...

మంథని నియోజకవర్గ పరిధిలోని పెద్దపల్లి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని 10 మండలాల్లో సిఎస్ఆర్ ఎస్సీ కంపోనేంట్ కింద సిసి రోడ్లు మరియు సైడ్ డ్రైన్ల అభివృద్ధికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రూ. 15 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఇందులో భాగంగా మల్హర్ రావు మండలానికి రూ. 1.60 కోట్లు కేటాయించడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, ఆయా గ్రామాల సర్పంచులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మల్హర్ రావు మండలంలో గ్రామాల వారీగా నిధులు ఎడ్లపల్లికి రూ. 30 లక్షలు, రుద్రారం గ్రామానికి రూ. 20 లక్షలు, పెద్దతూండ్ల గ్రామ పంచాయతీ పరిధికి రూ. 15 లక్షలు (పెద్దతూండ్ల 10, గాదంపల్లి 5), అలాగే అన్సాన్ పల్లి, దుబ్బపేట, ఇప్పలపల్లి, కొండంపేట, కొయ్యూరు, తాడిచెర్ల, వల్లెంకుంట గ్రామాలకు రూ. 10 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. అడ్వాలపల్లి, చిన్నతూండ్ల, మల్లంపల్లి, మల్లారం, నాచారం గ్రామాలకు రూ. 5 లక్షల చొప్పున అభివృద్ధి పనుల కోసం కేటాయించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ.. మంథని నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



## అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మైలర్ దేవ్ పల్లి

- నిబంధనలకు విరుద్ధంగా భారీ సెల్లార్
- తెలిసినా అటువైపు కన్నెత్తి చూడని అధికారులు
- ఏలాంటి అనుమతులు లేని సెల్లార్ పై చర్యలు తీసుకోవాలి
-భారీగా ముడుపులు అందడమేనని స్థానిక ప్రజల అనుమానాలు




మహేశ్వరం, మే 03, (ప్రజా కలం)

అత్తాపూర్ జిహెచ్ఎంసి మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా భారీ సెల్లార్ నిర్మాణం జరుగుతుందని అత్తాపూర్ జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణంపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.ఇంత భారీ అక్రమ నిర్మాణం జరుగుతున్నా అధికారులు మౌనంగా ఉండటానికి కారణం వారికి భారీగా ముడుపులు (లంచాలు) అందడమేనని స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సామాన్యులు చిన్న ఇల్లు కట్టుకోవాలంటే నిబంధనల పేరుతో వేధించే అధికారులు, ఇలాంటి అక్రమ కట్టడాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఆ భవనాన్ని సీజ్ చేయాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సామాన్య ప్రజలకు ఒక న్యాయం బడా బాబులకు మరొక న్యాయమాన్ని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## మహిళా సాధికారత,దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం-పీఎల్ శ్రీనివాస్




కంటోన్మెంట్: మే 3: ప్రజా కలం ప్రతినిధి

గత నాలుగు దశాబ్దాలుగా నిస్వార్థ రాజకీయాలతో ప్రజల చెంతకు చేరువవుతున్న బీజేపీ, ప్రధాని మోడీ నాయకత్వంలో అవినీతి రహిత పాలనను అందిస్తోందని బీజేపీ అధికార ప్రతినిధి పి.ఎల్. శ్రీనివాస్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ, ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవంతో, 1985 విద్యార్థి దశ నుండి నేటి వరకు రాజకీయాల్లో నిబద్ధతతో పనిచేస్తున్నానని ఆయన తెలిపారు. మోడీ తన మూర్తి సమయాన్ని ప్రజల కోసమే వెచ్చిస్తున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు పార్లమెంట్, అసెంబ్లీలతో పాటు స్థానిక సంస్థల్లోనూ చురుకైన పాత్ర పోషించాలని, కష్టకాలంలో వారు అందించే ధైర్యం వెలకట్టలేనిదని ఆయన కొనియాడారు. దక్షిణ, ఉత్తర భారత దేశాల్లో సీట్ల సంఖ్య పెరిగితే మహిళలకు మరిన్ని అవకాశాలు దక్కుతాయని వివరించారు.బీజేపీ నాయకురాలు, మహంకాళి జిల్లా సెక్రటరీ అలేఖ్య ప్రతాప్ మాట్లాడుతూ, మహిళలు ఇకపై ఇంటికే పరిమితం కాకుండా ఆర్థిక స్వేచ్ఛను సాధించాలని పిలుపునిచ్చారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా మహిళలకు రాజకీయంగా గొప్ప గుర్తింపు లభిస్తుందని, సమాజాన్ని నడిపించే శక్తి వారికి ఉందని పేర్కొన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయితేనే మహిళా బిల్లు వల్ల పూర్తిస్థాయి అవకాశాలు దక్కుతాయని ఆమె విశ్లేషించారు.సర్వ్ టు సొసైటీ నినాదంతో సామాజిక సేవలో మహిళలు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ప్రధాని మోడీ హయాంలో 7,230 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతంగా జరుగుతోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం వాగ్దానాలకే పరిమితమై రాష్ట్రంపై ఆరు లక్షల కోట్ల అప్పుల భారం వేసిందని, తాజా కాంగ్రెస్ ప్రభుత్వం దానికి వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని, వారి వైఫల్యాలు ఇప్పటికే స్పష్టమయ్యాయని దుయ్యబట్టారు. తెలంగాణా అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ తారా చందు తదితరులు పాల్గొన్నారు..

## బట్టల దుకాణంలో షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 3 ప్రజా కలం : ఎల్లారెడ్డి పట్టణంలోని కనెక్ట్ రెడిమేడ్ డ్రెస్సెస్ బట్టల దుకాణంలో శనివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో దుకాణంలోని బట్టలు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. అలాగే విద్యుత్ బల్బులు, ఇతర సామాగ్రి కాలిపోయాయి. ఆదివారం ఉదయం బట్టల షాపు యాజమాని దేవేందర్ షాపు తెరిచేందుకు వచ్చి చూసేసరికి బట్టలు కాలిన వాసన రావడంతో వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫైర్ ఇంజన్ తో సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఆ పాటికే జరగాల్సిన నష్టం పూర్తిగా జరిగిపోయింది. దుకాణానికి గ్లాస్ ఫిట్టింగ్ ఉండడం వల్ల ఇతర దుకాణాలకు మంటలు వ్యాపించలేదు. దీంతో భారీ అగ్నిప్రమాదం తప్పిందని చెప్పవచ్చు. ఆస్తి నష్టానికి సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కలం కౌంటర్




## రైతుల సమస్యలే ప్రధాన ఎజెండా

- కలెక్టరేట్ల ముట్టడి, ధర్నాలను బీఆర్ఎస్ చేపట్టాలి
- ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పోరాడాలి
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దిశానిర్దేశం
- మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో భేటీ
-6న వరంగల్ సభ నేపథ్యంలో కీలక సమావేశం

హైదరాబాద్, మే 3: తెలంగాణ రాజకీయాల్లో మరోకీలక పరిణామం చోటుచేసుకుంది. రైతుల సమస్యలే ప్రధాన ఎజెండాగా బీఆర్ఎస్ తీసుకోవాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అన్నదాతలకు మద్దతుగా కలెక్టరేట్లను ముట్టడించాలని, ధర్నాలను చేపట్టాలని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పోరాడాలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు దిశానిర్దేశం చేశారు. 6న నిర్వహించనున్న వరంగల్ సభ నేపథ్యంలో కేటీఆర్, హరీశ్‌రావుతో ఆదివారం కీలక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు భేటీ కావడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. రాష్ట్రంలో మారుతున్న తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశంలో ముఖ్యంగా రైతుల సమస్యలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం.



ఈనెల 6న వరంగల్‌లో రైతు సభ నిర్వహించినున్న క్రమంలో ఈ సమావేశం ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా సభలో ప్రసంగించాల్సిన పలు అంశాలపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు చర్చించినట్లు తెలిసింది. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, ధాన్యం కొనుగోళ్లలో వైఫ ల్యం, పంటల కనీస మద్ద తు ధరలు, సాగునీటి ఇబ్బందులు, రుణభారం వంటి అంశా లు రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో రైతు సమస్యలను ప్రజా ఎజెండాగా మార్చి ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. వరంగల్ సభ వేదికగా రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగం గా జిల్లాల వారీగా కలెక్టరేట్ల ముట్టడి, రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసినట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు నాయకత్వాన్ని యాక్టివ్ చేస్తూ, రైతు సమస్యలపై పెద్దఎత్తున ఉద్యమం చేపట్టే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వంపై రాజకీయ దాడికి మరింత పదును పెట్టడంపై కూడా ఈ సమావేశంలో ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రజల్లో బలంగా చాటిచెప్పాలని, అన్ని వేదికలపై ఈ అంశాన్ని హైలెట్ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ భేటీతో బీఆర్ఎస్ మళ్లీ ఉద్యమాల దిశగా అడుగులు వేస్తోందనే సంకేతాలు

## ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును పరిష్కరిస్తాం

మొదటి పేజీ తరువాయి...

ప్రతి సోమవారం ఇళ్ల నిర్మాణానికి నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తోందని తెలిపారు. మే నెలాఖరులో రెండవ దశ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, మూడవ, నాలుగవ దశల్లో కూడా ఇళ్లు మంజూరు కొనసాగుతాయని, ప్రతి అర్హుడికి ఇల్లు అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ దరఖాస్తుల్లో



ఇప్పటికే వందల సంఖ్యలో పరిష్కారం చూపామని తెలిపారు.

రైతుల సంక్షేమం కోసం ఈ సంవత్సరం భారీగా దిగుబడి వచ్చిన వడ్లు, మొక్కజొన్న పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. పంటలు కొనుగోలు చేసిన వెంటనే వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని, రైతు భరోసా క్రింద ఎకరానికి సహాయాన్ని 10 వేల నుంచి 12 వేలకు పెంచామని తెలిపారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నామని తెలిపారు. మే 5 నుంచి 7 వరకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రతి క్లస్టర్‌కు 1500 నుంచి 2000 వరకు దరఖాస్తులు అందుతున్నాయని తెలిపారు. ఈ రోజు కూడా అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావడం మంత్రి నాయకత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. అందిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, అర్హమైన ప్రతి దరఖాస్తును తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నాగజ్యోతి మాట్లాడుతూ గతంలో తాము ఒకే గదిలో నివసిస్తూ ఇబ్బందులు పడినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక తమకు ఇల్లు మంజూరై నిర్మాణం పూర్తయిందని, బిల్లులు సకాలంలో వచ్చాయని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలు కూడా అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి ప్రజా దర్బార్‌లో మంత్రి మౌలిక సమస్యల పరిష్కారానికి బీజేపీ గుండా ఉపేందర్ రెడ్డి వినతి.

పాలేరు మే 03( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలోని ఆదివారం విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలని, ఇక్కడ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు



చేయాలని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. కూసుమంచికి సమీపంలో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లేకపోవడం వల్ల బడుగు, బలహీన వర్గాల, ఎస్సీ, ఎస్టీ మరియు పేద కుటుంబాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆయన అన్నారు.

ఈ రోజు కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన ప్రజా దర్బార్ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో బస్ స్టాండ్ నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల కమిటీల రద్దు, ప్రజావాణి దరఖాస్తుల త్వరిత పరిష్కారం, క్రీడా ప్రాంగణాన్ని గుర్తించి వినియోగంలోకి తేవడం, డిప్యూటీ తాహసీల్దార్ పోస్టు నియామకం, 200 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.అర్హులైన అందరికీ పింఛన్లు ఇవ్వాలని, మండల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీజేపీ నాయకులు మంద చంద్రశేఖర్ గౌడ్, బద్దం వెంకటరెడ్డి, జువ్వాడి సురేష్ తదితరులు ఉన్నారు.

## భావోద్వేగానికి లోనైన సిపి సుధీర్ బాబు

ఇబ్రహీంపట్నం : రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం 3వ బెటాలియన్లో ఫ్యూచర్ సిటీలో గౌరవ వందనం స్వీకరించిన కమిషనర్ జి.సుధీర్ బాబు ఇబ్రహింపట్నం 3వ బెటాలియన్లో రిటైర్మెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అందరి సహకారం వల్లే ముందుకు కోన సాగడం జరిగింది. ఈ పెరేడ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. దాదాపు 31 సంవత్సరాల కాలం వివిధ హోదలలో పని చేయడం జరిగిందని బావోగ్వేదనికి లోనైయారుర. పని చేయడం మన బాధ్యత ఫలితం అదే వస్తుంది. ప్రతి స్థాయి నుండి మనం చేసే పనిలో ఎత్తు పల్లాలు ఉంటాయి వాటిని అధిగమించి ముందుకు సాగాలి. పోలీస్ శాఖలో ఎవరికి రాని అవకాశాలు నాకు మాత్రమే దక్కాయి. వివిధ కమిషనరేట్ పరిధిలో నాలుగు సార్లు సిపిగా విధులు నిర్వహించడం జరిగింది . పూర్వ రాచకొండ ప్రస్తుత ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ను నెంబర్ వన్ స్థానాన్ని అందిపుచ్చుకున్నాం. క్రైమ్, సైబర్ నేరాలు ,ట్రాఫిక్ నిబంధనలు, మహిళల రక్షణ కల్పించడంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన పోలీస్ అధికారుల పాత్ర కీలకం అందరు సమిష్టి కృషితోనే ఫలితాలను సాధించాం అని సిపి సుదీర్ బాబు అన్నారు.

# వర్షంలోనూ. 'భరోసా'!

- తడిసినా వీడని జనం.. గదిలో కూర్చుని మంత్రి పొంగులేటి వినతుల స్వీకరణ
- బచ్చోడు 'ప్రజా దర్బార్'కు అపూర్వ స్పందన
- అధికారులే ప్రజల వద్దకు రావాలి.. అదే ఈ ప్రభుత్వం లక్ష్యం
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు : మంత్రి.



పాలేరు మే 03( ప్రజా కలం న్యూస్)

తిరుమలాయపాలెం : వాన ధారగా కురుస్తోంది.. బయట ఉంటే తడిసి ముద్దవ్వక తప్పని పరిస్థితి. కానీ, తమ గోడు వినే 'పెద్దన్న' వచ్చాడని తెలిసి ఆ వానను కూడా ప్రజలు లెక్కచేయలేదు. ప్రజల కష్టాలు తీర్చేందుకు వచ్చిన మంత్రి పొంగులేటి సైతం వర్షానికి వెరవలేదు. సభా ప్రాంగణం తడిసినా, స్కూలు గదిని వేదికగా చేసుకుని బాధితుల కన్నీళ్లు తుడిచారు. పాలేరు నియోజకవర్గంలో ఆదివారం సాయంత్రం జరిగిన 'ప్రజా దర్బార్'లో కనిపించిన దృశ్యమిది!

–చినుకు పడినా.. చిక్కులు విన్నవించిన జనం

తిరుమలాయపాలెం మండలం బచ్చోడు క్లస్టర్ పరిధిలోని 12 గ్రామ పంచాయతీల ప్రజల కోసం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. సభ సాగుతున్న తరుణంలో ఒక్కసారిగా వాతావరణం మారి వర్షం కురిసింది. జనం చెల్లాచెదురవుతున్న సమయంలో మంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే పాఠశాలలోని ఒక తరగతి గదిలోకి వెళ్లి, అక్కడే బెంచీలపై కూర్చుని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వర్షంలో తడుస్తూ వచ్చిన బాధితులకు "నేను ఉన్నాను.. మీ సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం" అని అభయమిచ్చారు.

– చెప్పులు అరిగేలా తిరిగే రోజులు పోయాయి!

అంతకుముందు సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగిస్తూ... "ప్రజలు తమ సమస్యల కోసం ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగే పాత పద్ధతులకు స్వస్తి పలకాలి. ప్రభుత్వమే నేరుగా మీ గడప వద్దకు వచ్చి సేవలు అందించాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష. అందుకే ఈ క్లస్టర్ స్థాయి ప్రజా దర్బార్లను నిర్వహిస్తున్నాం" అని పేర్కొన్నారు.

# మంత్రి మనసు వెన్న.. స్పందన మెరుపు తీగ!

- ఎడమ కాలు లేని ఓ మహిళకు 'పొంగులేటి' అభయం.. 120 నిమిషాల్లోనే అందిన వీల్ చైర్!
- ప్రజా దర్బార్‌లో బాధితురాలికి అండగా నిలిచిన మంత్రి.. క్షేత్రస్థాయిలో సత్వర పరిష్కారం!



పాలేరు మే 03(ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారం అంటే ఆజ్ఞాపించడం కాదు.. ఆపదలో ఉన్నవారి కన్నీరు తుడవడమేనని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి నిరూపించారు. సామాన్యుల సమస్యలను నేరుగా వినేందుకు ఆయన నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' ఒక నిరుపేద మహిళ జీవితంలో కొత్త వెలుగులు నింపింది. ఎడమ కాలు లేక, కనీసం అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో ఉన్న ఓ బాధితురాలి ఆవేదన చూసి చలించిన మంత్రి.. కేవలం రెండు గంటల వ్యవధిలోనే ఆమెకు ఊతమిచ్చారు.

– కదిలించిన దీనగాథ

మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన షేక్ షకీనా అనే మహిళకు ఎడమ కాలు లేదు. నడవలేక, తన పనులు తాను చేసుకోలేక నిత్యం నరకయాతన పడుతున్న ఆమె, ఆశగా ప్రజా దర్బార్‌కు చేరుకుంది. తన దీనస్థితిని మంత్రి పొంగులేటికి వివరిస్తూ.. "అయ్యా.. నా కాలు లేక బతుకు భారమైంది.. ఒక చక్రాల కుర్చీ ఉంటే ఎవరి మీద ఆధారపడకుండా నా పనులు నేను చేసుకుంటాను" అని వేడుకుంది. ఆ మహిళ ఆర్తిని చూసిన మంత్రి మనసు వెన్నలా కరిగిపోయింది. "అమ్మా.. దిగులు పడకు, నేనున్నాను" అని భరోసా ఇచ్చారు.


– మెరుపు వేగంతో భరోసా

మంత్రి ఆదేశం మెరుపు తీగలా పనిచేసింది. విన్నపం అందిన కేవలం 120 నిమిషాల్లోనే అధికారులు కొత్త వీల్ ఛైర్‌ను సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో మంత్రి పొంగులేటి స్వయంగా ఆమె పక్కన నిలబడి, ఆత్మీయంగా పలకరిస్తూ వీల్ ఛైర్‌ను అందజేశారు. సమస్య చెప్పిన కొద్దిసేపటికే పరిష్కారం లభించడంతో ఆ మహిళ కళ్లలో మెరిసిన ఆనంద బాష్పాలే పొంగులేటి ప్రజా పాలనకు నిదర్శనంగా నిలిచాయి.

– సర్వత్రా హర్షం

తక్షణమే స్పందించి తనకు అండగా నిలిచిన మంత్రికి షకీనా మనసారా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా ప్రజా దర్బార్‌లు నిర్వహిస్తూ, ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తున్న మంత్రి పొంగులేటి తీరుపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున హర్షం వ్యక్తమవుతోంది.

# ఏపీకి 11,056 కోట్లు..



విజయవాడ : ఒక ఎకో సిస్టం డెవలప్ కావాలంటే అక్కడ అనుకూల పరిస్థితులు సృష్టించాలి. అవి సృష్టించాలంటే అక్కడి నాయకత్వానికి దూర దృష్టి ఉండాలి. అలాంటి దూర దృష్టి ఉన్న నాయకుడు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలడు. దానికోసం అవకాశాలను సృష్టించగలడు. అంతిమంగా ఆ ప్రాంతాలను గొప్పగా వృద్ధి చేయించగలడు. అలాంటి నాయకుడే ఇప్పుడు ఏపీకి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన దార్శనికత వల్ల ఏపీ కథ మొత్తం మారిపోయింది.ఏ ప్రభుత్వానికైనా ఆదాయం అత్యంత అవసరం. ఎందుకంటే ఆదాయం ఉంటేనే అభివృద్ధి పనులు చేయడానికి సాధ్యమవుతుంది. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలవుతుంది. ఆదాయం రావాలంటే ప్రజల్లో నమ్మకం పెరగాలి. కొనుగోలు శక్తి పెరగాలి. అప్పుడే ఆర్థిక వృద్ధి.. అభివృద్ధి సాధ్యమవుతుంది.. ఏపీ రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది.. ముఖ్యంగా 2019 నుంచి 2024 వరకు ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి అంతంత మాత్రమే ఉండేది. అప్పులు మాత్రం దారుణంగా ఉండేది. ఈ క్రమంలో నాశనమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నాలు మొదలుపెట్టారు. తన అనుభవాన్ని మొత్తం రంగరించారు. ఫలితంగా ఏపీ రాష్ట్ర అభివృద్ధి బాట పట్టింది.ఏపీ రాష్ట్రానికి సంబంధించి రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయాన్ని పరిశీలనకు తీసుకుంటే.. గత ఆర్థిక సంవత్సరం అద్భుతమైన వృద్ధి కనిపించింది. అంతకుముందు ఏడాదితో పోల్చి చూస్తే ఇది ఏకంగా 25% ఎక్కువ. బడ్జెట్ అంచనాలను దాదాపు 98.4% సాధించింది. 2024-2025లో 8, 847 కోట్లుగా ఉన్న ఆదాయం.. 2025-26 లో 11,056 కోట్లకు చేరుకుంది. డిజిటల్ విధానం, పరిపాలన సంస్కరణల వల్ల రిజిస్ట్రేషన్ల ఆదాయంలో పెరుగుదల కనిపించింది.. ఈ స్థాయిలో ఆదాయం సాధించడం అంటే మామూలు విషయం కాదు.. పైగా ఇంతటి వృద్ధి అన్ని రకాల వసతులు ఉన్న రాష్ట్రాల్లో కూడా సాధ్యం కాలేదు. కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టడం.. రాజధాని నగరంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతూ ఉండడం.. ప్రభుత్వపరంగా సానుకూల నిర్ణయాలు కనిపిస్తూ ఉండడంతో.. ఏపీ రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం అమాంతం దూసుకుపోయింది.. ఇదే జోరు గనుక కొనసాగితే వచ్చే రోజుల్లో కూడా ఆదాయం మరింత పెరుగుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు"ఆంధ్రప్రదేశ్లో సానుకూల వాతావరణం కనిపిస్తోంది. ఒకప్పటి మాదిరిగా ఒత్తిడి లేదు. అన్ని అనుమతులు త్వరగానే వస్తున్నాయి. భూమి కేటాయింపులు కూడా జరిగిపోతున్నాయి.. ప్రభుత్వం రంగంలోకి దిగి అన్ని రకాల అనుమతులు త్వరగానే లభించేలా చేస్తుంది. ముఖ్యంగా డిజిటల్ విధానంలో భూ వ్యవహారాలు సాగుతున్నాయి. దీనివల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోతున్నాయి. ఇవి మార్పునకు సంకేతంగా కనిపిస్తున్నాయని" భూములు కొనుగోలు చేస్తున్న వారు అంటున్నారు.

విశాఖపట్నం ప్రాంతాన్ని పర్యాటకంగానే ఇప్పటిదాకా చూశారు. అయితే ఆ నగరంలో మరో కోణాన్ని చూశారు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. అందువల్లే ఈ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన శ్రీకారం చుట్టారు. 2014 నుంచి 2019 వరకు విశాఖపట్నంలో విస్తృతంగా రోడ్లను నిర్మించారు. ఐటీ కార్యకలాపాలకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందని కార్పొరేట్ కంపెనీలకు సంకేతాలు పంపించారు. దీంతో మనదేశంలో పేరుపొందిన కంపెనీలు శాఖలను ఏర్పాటు చేశాయి. 2019లో ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాత ఐటీ కార్యకలాపాలు మందగించాయి.మళ్లీ ఇప్పుడు ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం రూపు రేఖలు మారిపోతున్నాయి.

## అదుపుతప్పి బోల్తా పడ్డ కారు

**తృటిలో తప్పిన ప్రమాదం**

**క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు**

**మానవత్వాన్ని చాటుకున్న నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ**

**ప్రమాద బాధితులకు అండగా నిలిచిన సర్పంచ్ కొమ్ము కృష్ణ**

నందిగామ మే 03 (ప్రజా కలం):ప్రతినిధి

షాద్‌నగర్ నుండి సోలిపూర్ వెళ్లే రహదారిలో ఆదివారం మధ్యాహ్నం అదుపు తప్పిన కార్ రోడ్డు పక్కన వున్నా కాలువలోకి దూసుకెళ్లి బోల్తా పడ్డ ఘటన సోలిపూర్ సర్వీస్ రోడ్ చోటుచేసుకుంది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో అదే దారిలో వెళ్తున్న రంగారెడ్డి




జిల్ల సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు నందిగామ గ్రామ సర్పంచ్ అయినా కొమ్ము కృష్ణ వెంటనే తన వాహనాన్ని ఆపి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కొమ్ము కృష్ణ స్థానికులతో కలిసి కారులో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీశారు. అదృష్టవశాత్తు కారులో ఉన్న వారు స్వల్ప స్వల్ప గాయలతో బైటపడ్డారు వారికీ పెద్ద ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు ఈ సందర్భంగా కొమ్ము కృష్ణ మాట్లాడుతూ ప్రయాణికులు అతివేగాన్ని నియంత్రించుకోవాలని మరియు రహదారులపై అప్రమత్తంగా ఉండాలని నిదానమే ప్రధానమని ప్రాణాలు కోల్పోతే మన ఇంట్లో పడే భాద చాలా ఎక్కువగా ఉంటుందని సూచించారు ముఖ్యంగా మలుపులు మరియు వెంచర్ల సమీపంలో వేగాన్ని తగ్గించాలని కోరారు సకాలంలో స్పందించి ప్రాణాలను కాపాడిన కొమ్ము కృష్ణ గారిని మరియు స్థానికులనులిక్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు పలువురు అభినందించారు.

తక్షణ విడుదల కోసం

G.O నెంబర్ 7 ను వెంటనే రద్దు చేయాలి

# పేద విద్యార్థులపై అన్యాయం ఆపాలి

## - శాతవాహన యూనివర్సిటీ బిఆర్ఎస్వి ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్



కరీంనగర్ ప్రతినిధి మే 03 (ప్రజాకలం) తక్షణ విడుదల కోసం G.O నెంబర్ 7 ను వెంటనే రద్దు చేయాలి అని,పేద విద్యార్థులపై అన్యాయం ఆపాలి అని శాతవాహన యూనివర్సిటీ బిఆర్ఎస్వి ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన G.O నెంబర్ 7 పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే నిర్ణయం అని ఆయన అన్నారు.

ఒకవైపు సుమారు రూ.9,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ, మరోవైపు విద్యార్థులే ముందుగా ఫీజులు చెల్లించాలని చెప్పడం పూర్తిగా అన్యాయం అని ఆయన పేర్కొన్నారు. "ఫీజులు ముందుగా చెల్లించి, తరువాత ప్రభుత్వం బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుంది" అనే విధానం పేద విద్యార్థులకు అమలు చేయలేని విధానం అని స్పష్టం చేశారు.

పేద విద్యార్థులు వేల రూపాయల ఫీజులు ముందుగా చెల్లించే స్థోమత లేకే స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలపై ఆధారపడుతున్నారని, అలాంటి పరిస్థితుల్లో ఈ విధానం వారిని విద్య నుండి దూరం చేసే ప్రమాదం ఉందని తెలిపారు.

ప్రస్తుతం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో సుమారు 14 లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీలలో నిలిచిపోయినట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం నిజంగా విద్యార్థుల సంక్షేమాన్ని కోరుకుంటే, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని నేరుగా విద్యాసంస్థలకు చెల్లించాలని, విద్యార్థులపై ఆర్థిక భారం మోపకూడదని డిమాండ్ చేశారు.

డిమాండ్లు:

G.O నెంబర్ 7 ను తక్షణమే రద్దు చేయాలి

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి – పేద విద్యార్థుల విద్యా హక్కులను రక్షించాలి

లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతారని హెచ్చరించారు.

# 'మట్టి' మాయాజాలంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**-ఏప్రాతిపధికన చెరువులను ఎంపికచేశారు**

**-అధికారుల నివేధికలను బహిర్గతం చేయాలి**

**-బీజేపీ రాష్ట్ర నేత గొట్టిముక్కుల సురేష్ రెడ్డి**



పెద్దపల్లి,మే 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లాలో చెరువు మట్టి,ఇసుక తవ్వకాలపై జిల్లా అధికార యంత్రాంగం శ్వేతపత్రం విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆదివారం ఆయన ఒక పత్రికాప్రకటన విడుదల చేశారు.జిల్లాలోని రాయకుంట చెరువు,కొదురుపాక చెరువు, ముత్తారం చెరువుల నుండి మట్టి తవ్వకాలను జరుపుకోవడానికి ఇటుకబట్టీల యాజమాన్యాలకు జిల్లా అధికారులు అనుమతులు ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టారు.ఏ ప్రాతిపధికన ఇటుకబట్టీలకు అనుమతులు మంజూరు చేశారని,ఎంత మట్టిని తవ్వడానికి అనుమతులు ఇచ్చారని సురేష్ రెడ్డి ప్రశ్నించారు.గతములో సైతం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటలవరకు మట్టి తవ్వకాల కొరకు అనుమతులు ఇవ్వడం జరిగిందని అయితే ప్రభుత్వం ఇచ్చిన అనుమతులకు మించి రాఘవాపూర్,కొత్తపల్లి చెరువుల నుండి భారీ ఎత్తున చెరువు మట్టిని ఇటుకబట్టీ యజమానులు తరలించుకుపోయారని ఆరోపించారు.దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి పెద్ద నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. రాజకీయ నాయకులు కనుసన్నుల్లోనే అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్న ఆయన,వారి ఒత్తిడి మేరకే అధికారులు అనుమతులు మంజూరు చేస్తున్నారని మండిపడ్డారు.సంబంధిత అధికారులు మట్టి తవ్వకాలపై కఠినంగా వ్యవహరించకుండా, వాహనాల ఫోటోలు తీయడం వల్ల ప్రయోజనం ఏంటని నిలదీశారు. ఎంపికచేసిన మూడు చెరువుల్లో మట్టి తవ్వకాలు జరపడం కొరకు సంబంధిత అధికారులు ఇచ్చిన నివేధికలను బహిర్గతం చేయాలని,చెరువుల్లో పేరుకున్న పూడిక లెక్కలు తేల్చాలని, అనుమతులు ఇవ్వడానికి విధించిన నిబందనలు ప్రజలకు తెలియజేయాలని కోరారు.మట్టి తవ్వకాల పర్యవేక్షణ బాద్యతలు ఏ శాఖాధికారికి ఇచ్చారో తెలపాలన్నారు.హడావుడిగా ఇటుకబట్టీలకు అనుమతులు మజూరు చేయడం వల్ల ప్రజల్లో అనేక అనుమానాలు నెలకొన్నాయని,వాటిని నివృత్తి చేయాల్సిన బాద్యత జిల్లా అధికారులపై ఉందని ఘాటుగా స్పందించారు. హరిత ట్రిబ్యూనల్ కోర్టులో మానేరు ఇసుకపై వాదనలు జరుగుతున్నప్పటికీ కరింనగర్ వైపు అనుమతులు ఇవ్వడమేంటన్నారు.అధికారుల తీరు అనుమానస్పధంగా ఉందని, మట్టి,ఇసుక తవ్వకాల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లయితే మరోమారు ప్రజాపోరాటాలకు తెరతీయవలసి వస్తుందని సురేష్ రెడ్డి హెచ్చరించారు.

# అరవింద్ నేటి ఈ స్థాయి కాంగ్రెస్ పార్టీ బిక్ష

## - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 03 (ప్రజాకలం) నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ ఈ స్థాయిలో ఉన్నాడంటే అది కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షఅని ఆయన తండ్రి ఆయన కుటుంబం అంతా కూడా కాంగ్రెస్ పార్టీ వల్లే అభివృద్ధి చెందారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు. ఆదివారం మెట్ పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ వస్త్రధారణ పై నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. అగర్భ శ్రీమంతుడు అయినా రాహుల్ గాంధీ సాధారణ జీవితం గడుపుతారని, ఒక చాయ్ వాలా గా చెప్పుకొనే వ్యక్తి లక్షలు ఖరీదు చేసే వస్త్రాలు ధరించడం మాత్రం సరి పోయింద అని ప్రశ్నించారు. నీ కుటుంబం కాంగ్రెస్ పార్టీ వల్లే అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ పార్టీనే విమర్శించే స్థాయికి దిగజారావన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటులో తెలంగాణ ఏర్పాటు గురించి తల్లిని చంపి బిడ్డను వేరు చేశారని విమర్శించారని, మొన్నటికి మొన్న మీ పార్టీ పార్లమెంటు సభ్యుడు తేజశ్వి సూర్యా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది దేశ విభజనతో పోల్చారని పాకిస్తాన్ ఏర్పాటు లాంటిదని అన్నారని దీనిని ఇప్పటి వరకు ఖండించలేదని మండిపడ్డారు. కానీ రాహుల్ గాంధీ వేసుకున్న బట్టల గురించి విమర్శించడం నీవెంత దిగజారవో సూచిస్తుందని అన్నారు.రాష్ట్రానికి పనికివచ్చే మాటలు మాట్లాడాలని నియోజకవర్గానికి ఇప్పటి వరకు చేసిన పనులు ఏంటో చెప్పాలని పార్లమెంటు సభ్యుడిగా ఎంపీ లాడ్స్ నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారని నిలదీశారు. కోరుట్ల శాసనసభ నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో నీకు పని చేసిన కార్యకర్తలని పట్టించుకోలేదని నీకు పని చేసిన కార్యకర్త మెట్ పల్లి మండలం వేంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మరణిస్తే నేటి వరకు కూడా కుటుంబాన్ని పరామర్శించలేదన్నారు.

భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ అధ్యక్షునిగా పని చేసిన నాయకుడు మృతి చెందిన ఆ కుటుంబాన్ని నేటి వరకు కూడా పరామర్శించని ఏకైక పార్లమెంటు సభ్యునివి అరవింద్ ఒక్కడేనని అన్నారు. మీది సంస్కారం అనిపించుకుంటుందా వీటన్నింటినీ వదిలిపెట్టి రాహుల్ గాంధీ వస్త్రాదరణ విషయంలో విమర్శించడం తగదని, మరొకసారి ఇలాంటి విమర్శలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుస రాజేశ్వర్, మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిజరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోసానికి మారుపేరు కాంగ్రెస్, బిజెపి పార్టీలు

## మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 03 (ప్రజాకలం) మారాష్ట్ర, కేంద్ర రాజకీయాల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు భవిష్యత్తు లేదని ప్రజలు ఆ పార్టీలపై నమ్మకం కోల్పోయారని. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజా పాలన పేరుతో కాలయాపన చేస్తుందని ఆరు గ్యారెంటీల సంగతి ఏమయిందని నిరుద్యోగ భృతి, విద్యార్థులకు స్కూటీలు, ప్రతి కుటుంబంలోని 18 సంవత్సరాలు నిండిన మహిళా ఆడబిడ్డలకు 2500 రూపాయలు, కల్యాణ లక్ష్మి స్కీములో తులం బంగారం అదనంగా ఇస్తామని చెప్పి అమలుపరచలేదన్నారు. నూతన రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఉన్న రేషన్ కార్డులు తీసివేస్తున్నారని ఆయనన్నారు. మరోవైపు బిజెపి గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెంచిందని ఆయన బిజెపి పార్టీపై మండిపడ్డారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల అయ్యాక ఆ పార్టీ అసలు రంగు బయటపడిందని ఎద్దేవా చేశాడు. గ్యాస్ పై ఒకేసారి ధర పెంచి సామాన్యుని నడ్డ విరిచిందని మోసానికి మారుపేరు బిజెపి పార్టీ అన్నారు. బిజెపి అడ్డగోలుగా గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతుందని ఆయన మండిపడ్డారు.

# సెపక్టాక్రా... 

# సెస్టోబాల్ పోటీలకు గాయత్రి విద్యార్థి ఎంపిక

పెద్దపల్లి,మే 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)


పట్టణంలోని గాయత్రీ విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థి ఎస్.వర సిద్దు జాతీయస్థాయి సెస్టోబాల్ పోటీలకు ఎంపికై తన ప్రతిభను చాటాడు.గత నెల జగిత్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సెస్టోబాల్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా తరపున 9వ తరగతి విద్యార్థి వర సిద్దు ప్రాతినిధ్యం వహించి,అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకొని జాతీయ స్థాయికి అర్హత సాధించాడు.

ఈ నెల 5 నుండి 7 వరకు హైదరాబాద్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో వర సిద్దు పాల్గొననున్నట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి.జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందిస్తూ, జాతీయ వేదికపై కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి,ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్ కుమార్ మరియు విద్యార్థి తండ్రి సంజీవ రాజ్ పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.




# మహిళల రాజకీయ భవిష్యత్తుపై కాంగ్రెస్ కుట్రలు

## -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య,



పెద్దపల్లి,మే 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకొని,సామాన్య మహిళలు రాజకీయంగా ఎదగకుండా అడ్డుపడుతున్న కాంగ్రెస్ పార్టీకి మహిళా లోకం తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య,రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి,మాజీ జడ్పిటిసి కందుల సంధ్యారాణి హెచ్చరించారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళా శక్తికి ప్రాధాన్యతనిస్తూ 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా,డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా రాజకీయంగా 50 శాతం అవకాశాలు కల్పించాలని చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఓటు వేయకుండా అడ్డుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీలో కేవలం ఇందిరా గాంధీ,సోనియా గాంధీ,ప్రియాంక గాంధీ వంటి వారసత్వ మహిళా నేతలు మాత్రమే అధికారంలో ఉండాలని కోరుకుంటున్నారని,బడుగు బలహీన వర్గాల సామాన్య మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టడం వారికి ఇష్టం లేదని ధ్వజమెత్తారు.డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయితే తెలంగాణలో అసెంబ్లీ స్థానాలు 60 వరకు పెరగడమే కాకుండా,ప్రస్తుతం ఉన్న 17 పార్లమెంట్ స్థానాలు 26కు పెరిగి మరింత మంది ఎస్సీ,ఎస్టీ మహిళలకు ప్రజాప్రతినిధులుగా అవకాశం లభిస్తుందని వారు వివరించారు.ఇంతటి గొప్ప అవకాశాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో మహిళలు భూస్థాపితం చేయడం ఖాయమని హెచ్చరించారు.విద్యావంతులైన మహిళలు చట్టసభలకు వెళ్ళినప్పుడే మెరుగైన సమాజం తయారవుతుందని,అందుకే బీజేపీ ఈ బిల్లును ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మహేష్,జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి,మాజీ ఎంపీపీ రేణుక,మహిళా నాయకురాలు వడ్డేపల్లి భారతి,పద్మ,నిర్మల,అపర్ణ,బెజ్జంకి దిలీప్,కందుల పోచం తదితరులు పాల్గొన్నారు.

# రాజారాంపల్లి హైవే రోడ్డుపై వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

## -కరీంనగర్ లో పట్టపగలే కాల్పులు జరిపి

## దాడి చేసి బంగారు ఆభరణాలను లూటి చేసిన దొంగలు

ఎండపల్లి, మే 03 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియో జకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో ఆదివారం రోజున హైవే రోడ్డుపై వాహనాల తనికి చేసిన పోలీసు లు కరీంనగర్ లో బంగారు ఆభర ణాలను దోచుకెళ్ళిన దొంగల కోసం వాహనాలను తనిఖీ చేశారు. కరీంనగర్ లో పట్టపగలే కాల్పులు జరిపి దాడి చేసి బంగారు ఆభర ణాలను లూటీ చేసిన దొంగల కొరకు పోలీసు బృందాలుగా ఏర్పడి రాజారాం పల్లి లో పోలీసుల వాహన తనిఖీలు రాష్ట్రవ్యాప్తంగా హై అలర్ట్ జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెలరీ షాపులో తుపాకుల తో చొరబడి సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఈ ఘటన లో పలు వురు గాయపడగా కొందరి పరి స్థితి విషమంగా ఉన్నట్లు సమా చారం క్షతగాత్రులను వెంటనే సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. దుండగు లు భారీగా బంగారు ఆభరణాల ను దోచుకుని పరారు అయ్యారని సమాచారం మొత్తం ఐదుగురు నిందితులు ఈ దోపిడీ లో పాల్గొ న్నట్లు పోలీసులు సీసీటీవీ దృశ్యా ల ఆధారంగా గుర్తించారు. సంఘ టన స్థలానికి చేరుకున్న పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన తో రాష్ట్రవ్యాప్తంగా హై అలర్ట్ ప్రక టించారు. నిందితుల ను పట్టు కునేందుకు పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమం లో జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామం లోని జగిత్యాల మూలమలుపు వద్ద వెల్గటూర్ ఎఐ పులిచెర్ల ఉదయ్ కుమార్ పోలీసు సిబ్బంది తో కలిసి వాహనాలను తనిఖీలు నిర్వ హించారు. అనుమానాస్పద వాహనాలను ఆపి తనిఖీలు చేస్తూ దుండగుల కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని అనుమానా స్పద వ్యక్తుల గురించి సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



## సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

### - ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 03 (ప్రజాకలం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ



ప్రణాళికలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ అధికారులకు సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, పనుల పురోగతిని నిరంతరం సమీక్షించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించి సమయంలో ప్రజల నుండి వినతులు వస్తే అర్హులైన వారిని గుర్తించి వెంటనే పరిష్కరించాలని అన్నారు.

## తప్పిపోయిన వృద్ధురాలు

గొల్లపల్లి మే 02 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన మానాల నర్సవ్వ 70 అనే వృద్ధురాలు



ఆత్మకూరు గ్రామంలో తన ఇంటిలో నివసిస్తూ ఉంటుంది. శనివారం రోజు అర్ధ రాత్రి 12 గంటల సమయంలో తన ఇంటికి తాళం వేసి వెళ్ళిపోయి ఇంటికి తిరిగి రాకపోవడంతో నర్సవ్వ కూతురు తడగొండ పోచవ్వ పోలీసులకు సమాచారం అందించి ఫిర్యాదు చేయగా ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తప్పిపోయిన మానాల నర్సవ్వ ఎత్తు 5 అడుగులు , చామన చాయ రంగు , ఎరుపు రంగు బ్లౌజు , తెలుపు రంగు చీర ధరించి ఉన్నట్లు తప్పిపోయిన వృద్ధురాలు ఆచూకీ ఎవరికైనా తెలిస్తే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి,

### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

గజ్వేల్ :03 మే 2026 (ప్రజా కలం ప్రతినిధి)

కారు అతివేగంతో డివైడర్ ఢీ కొట్టి రోడ్డు అవతల పక్కన ఉన్న లారీకి తగలడంతో ఇద్దరు యువకులు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన గజ్వేల్-ప్రజ్ఞాపూర్ శివారులో ఉ



న్న రింగ్ రోడ్ పై చోటు చేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి ఇబ్రహీంపట్నం కు చెందిన గౌతం (21) అఖిల్(23) అనిరుద్,బోడుప్పల్ కు చెందిన ప్రేమ్ వీరి వృత్తి ఫోటోగ్రాఫర్లు. హైదరాబాదు నుండి సిద్దిపేటకు వెళ్లి శివం గార్డెన్ లో జరిగిన శుభకార్యం లో పాల్గొని



తిరిగి హైదరాబాదుకు వెళుతుండగా మార్గమధ్యంలో ఉన్న గజ్వేల్-ప్రజ్ఞాపూర్ శివారులోని రింగ్ రోడ్ వద్ద డివైడర్ కు ఢీకొని అవతల రోడ్డులో ఉన్న లారీని బలంగా ఢీకొగా కారులో ప్రయాణిస్తున్న గౌతమ్ అఖిల్ అక్కడికక్కడే మృతి చెందగా ప్రేమ్,అనిరుద్ ల కు తీవ్ర గాయాలు కావడంతో విషయం తెలుసుకున్న గజ్వేల్ ఏసిపి నరసింహులు,సీఐ రవి కుమార్ హుటాగొట్టిన సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన యువకులను ప్రభుత్వాసుపత్రికి తరలించడంతోపాటు క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నట్లు సిఐ రవికుమార్ తెలిపారు.





## కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం : బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ జగన్.

ప్రజాకలం/జగద్గిరిగుట్ట (ప్రతినిధి): ఆదివారం 126-జగద్గిరిగుట్ట డివిజన్ శివనగర్ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ నివాసం వద్ద కొలుకుల జగన్ నాగరాజు ఆధ్వర్యంలో పలు సమస్యలపై మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, కాలనీవాసులంతా ఐకమత్యంగా ఉండి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని, అభివృద్ధిలో తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన సభ్యులు నాగరాజు రమేష్ లాలయ్య అశోక్ గౌడ్ నాగరాజు అనుమమ్మ కవిత అనిత నిర్మల సుజాత రాధా రమాదేవి లావణ్య భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్టార్టప్ వృద్ధికి పటిష్టమైన పునాది ఆవశ్యం

### : న్యాయ వ్యూహకర్త అడ్వకేట్ మోక్ష కీలక సూచనలు

హైదరాబాద్, మే 3 (ప్రజా కలం ప్రతినిధి)



భారతదేశ స్టార్టప్ రంగం ప్రస్తుతం కేవలం విస్తరణపైనే కాకుండా, సుస్థిరమైన అభివృద్ధి మరియు పటిష్టమైన పాలనపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలో స్టార్టప్ సంస్థల నిర్మాణంలో న్యాయ వ్యూహాల ప్రాధాన్యతను వివరిస్తూ న్యాయ వ్యూహకర్త అడ్వకేట్ మోక్ష కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలో ఉన్న అనియంత్రిత విస్తరణ ధోరణి స్థానంలో, ఇప్పుడు దీర్ఘకాలిక స్థిరత్వం మరియు కార్యాచరణ క్రమశిక్షణతో కూడిన నమూనాలు ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చట్టపరమైన నిబంధనలు అనేవి కేవలం సమస్యలు వచ్చినప్పుడు చూసుకునే రక్షణ కవచాలు మాత్రమే కాదని, వ్యాపారం ప్రారంభ దశ నుండే అవి సంస్థ నిర్మాణంలో అంతర్భాగంగా ఉండాలని అడ్వకేట్ మోక్ష స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం అనేక స్టార్టప్‌లు పబ్లిక్ మార్కెట్లలోకి ప్రవేశిస్తూ ఐపీఓల (ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్స్) దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో పారదర్శకత మరియు జవాబుదారీతనం మరింత ముఖ్యంగా మారాయి. ముఖ్యంగా డేటా పరిరక్షణ చట్టాలు కఠినతరం కావడం మరియు అంతర్జాతీయ నియంత్రణ చట్రాలు సంక్లిష్టంగా మారడం వల్ల, వ్యాపారాలు చురుకైన న్యాయ వ్యూహాలను అవలంబించాల్సిన అవసరం ఏర్పడింది. డిజిటల్ యుగంలో నియమపాలన (నిబంధనల అమలు) అనేది ఒక బాహ్య బాధ్యతగా కాకుండా, సంస్థ యొక్క అంతర్గత సంస్కృతిలో భాగం కావాలని ఆయన నొక్కిచెప్పారు. లీగల్‌టెక్ ఆవిష్కరణల ద్వారా భారత వ్యవస్థాపక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన కృషిని నిపుణులు కొనియాడుతున్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### -హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### -వంటేరు ప్రతాపరెడ్డి



గజ్వేల్ :03 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పరిష్కరించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తీసుకురావాలని ఆదివారం నాడు గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డికి ఆశా వర్కర్లు తమ సమస్యలను తెలుపుకుంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అబద్దాల పునాదుల మీద,అసత్య మాటల మీద ఏర్పడిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ వర్కర్లకు ప్రతినెల 18 వేల రూపాయలు వేతనం ఇస్తామని మరియు వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఆశ వర్కర్లను మోసం చేసిన ఘనుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం వచ్చాక దఫా దఫాలుగా నిరసనలు తెలిపిన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన కనీసం చీమకుట్టినట్లు కూడా లేదని, ఆశా వర్కర్లను పట్టించుకోవడంలేదని ఆశ వర్కర్లు వంటేరు ప్రతాప రెడ్డి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ 28 మాసాలు గడుస్తున్న ఆశా వర్కర్ల కు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. గ్రామాలలో ఆశ వర్కర్లు పసిపిల్లనుండి మొదలుకుంటే పండు ముసలమ్మ వరకు అన్ని రకాల వైద్య పరమైన, ఆరోగ్యపరమైన సహాయ సహకారాలు అందిస్తారని ప్రభుత్వానికి ప్రతినిత్యం చేదోడు వాదోడుగా ఉంటారని అన్నారు. బీపీ చెక్ అప్ మొదలుకొని గర్భిణీ స్త్రీలను కంటికి రెప్పలా చూసుకోవడం ట్యాబ్లెట్లను పంపిణీ చేయడం వృద్ధులకు వికలాంగులకు నెల నెల టాబ్లెట్లను పంపిణీ చేయడం, పుట్టిన పిల్లలకు క్రమం తప్పకుండా తేదీలతో సహా టీకాలు వేయడం,లాంటి ఎన్నో రకాల నిరంతరం ప్రజల ఆరోగ్య క్షేమం ఆశా వర్కర్లు పనిచేస్తారని అన్నారు.

తమ కుటుంబాలను సైతం ఒక్కోసారి వదులుకొని ప్రజా ఆరోగ్యం కోసం ఆశ వర్కర్లు పరితపిస్తారని తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న ఆశా వర్కర్లను కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మోసం చేయడం చాలా దారుణమని మండిపడ్డారు. ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని వెంటాడుతామని వారికి ఇచ్చిన డిమాండ్లను లను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వెంటనే పరిష్కరించాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు ఆశా వర్కర్లకు డిఆర్ఎస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలుపుతుందని వారు భవిష్యత్తులో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్న సంపూర్ణ మద్దతు ఉంటుందని వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి వి జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి,వివిధ మండలాల ఆశా వర్కర్ లు మంజుల, స్వప్న,అంజలి,గజ్వేల్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, ఉమర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

### - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నత్తి మైసయ్య డిమాండ్

### - బోడుప్పల్లో 376వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల

మేడిపల్లి మే 3(ప్రజాకలం న్యూస్)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 376వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి భారత రాజ్యాంగ నిర్మాణం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ నేటి విద్యార్థులకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని భవిష్యత్ తరాలకు అంబేద్కర్ చరిత్రను తెలియజేయాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అందుకు పాఠ్యాంశాలలో అంబేద్కర్ జీవిత చరిత్ర చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య ,రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య, ఎం దాసు పర్వతాలు ,సగ్గు నరసింహ, చిల్ల అంజయ్య ,ఎ.రాజేష్, జి వెంకటేశ్వర్లు,గరుగుల స్వర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్ (యూజీ)--2026 పరీక్ష.

### -జిల్లాలో మొత్తం 2,772 మంది అభ్యర్థులకు గాను 2,704 మంది పరీక్షకు హాజరు- 68 మంది గైర్హాజరు.

సంగారెడ్డి, ప్రతినిధి మే 03:( ప్రజా కలం): సంగారెడ్డి జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ (యూజీ)--2026 పరీక్ష ప్రశాంతంగా



ముగిసింది. పరీక్ష నిర్వహణను పర్యవేక్షించేందుకు అడిషనల్ కలెక్టర్ పాండు పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సంగారెడ్డి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తార డిగ్రీ కళాశాల, ఇస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇస్నాపూర్ టీఎస్ఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల, అలాగే ఎద్దు మైలారం ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలోని కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాలలో అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పరీక్ష నిర్వహణ విధానం తదితర అంశాలను ఆయన సమీక్షించారు. పరీక్ష సజావుగా, నిబంధనల ప్రకారం జరుగడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మొత్తం 2,772 మంది అభ్యర్థులకు గాను 2,704 మంది పరీక్షకు హాజరైనట్లు,68 మంది గైరాజరైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేశాయి. అడిషనల్ కలెక్టర్ వెంట జిల్లా కోఆర్డినేటర్ భారతీదేవి ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులను ఘనంగా సన్మానించిన కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ...

మల్హర్ , మే 03 ప్రజాకలం ప్రతినిధి...

భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని కొయ్యూరు గ్రామంలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ఆదివారం కొయ్యూరు గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందజేసి అబినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మహిళా విభాగం మండల జనరల్ సెక్రటరీ తెప్పల రజిత, మాజీ సర్పంచ్ లింగమూర్తి, మాజీ ఉప సర్పంచ్ మమత పాల్గొన్నారు. అలాగే యూత్ అధ్యక్షుడు లకవత్ రాజేందర్, హనుమాన్ టెంపుల్ అధ్యక్షుడు లచ్చన్న, సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి శ్రీనివాస్, సిద్ది శంకర్, బాపురెడ్డి, రజిత, సవిత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇక సర్కారీ మెట్రో



హైదరాబాద్ : హైదరాబాద్ మహానగర ముఖ చిత్రాన్ని మార్చేసిన లక్షలాది మందికి చేరువైన హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టులో ఒక కీలక అధ్యాయం ముగిసింది. ఇన్నాళ్లూ ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యం కింద లార్సన్ అండ్ టూబ్రో(ఎల్ అండ్ టీ) నిర్వహణలో ఉన్న మెట్రో మొదటి దశ, ఇప్పుడు పూర్తిగా తెలంగాణ ప్రభుత్వ వశమైంది. దాదాపు 15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఎల్ అండ్ టీ ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకోగా మెట్రో పగ్గాలను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశను హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ ద్వారా స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్యరూపం దాల్చింది.. ఎల్ అండ్ టీ మెట్రో రైలు లిమిటెడ్‌లో ఉన్న మొత్తం వంద శాతం ఈక్విటీని 1, 461.47 కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ ఒప్పంద పత్రాలపై హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, ఎల్ అండ్ టీ ప్రతినిధి డీకే సేన్, ఎల్ అండ్ టీ మెట్రో ఎండీ కేవీబీ రెడ్డి సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణరావు, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మెట్రో మాజీ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సాక్షులుగా ఉన్నారు అంతకు ముందు ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ ఎన్ సుబ్రహ్మణ్యన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ ప్రక్రియపై చర్చించారు. మెట్రోను స్వాధీనం చేసుకోవడంలో కేవలం వాటాలను కొనుగోలు మాత్రమే కాకుండా భారీ ఆర్థిక బాధ్యతలను కూడా ప్రభుత్వం స్వీకరించింది.

ఏప్రిల్ 30, 2026 నాటికి ఎల్ అండ్ టీ మెట్రోపై ఉన్న 13, 538.53 కోట్ల అప్పును ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం హామీతో రీఫైనాన్స్ చేయనున్నారు. ఈ లావాదేవీ పూర్తి అయిన తర్వాత ఎల్ అండ్‌టీ ఈ మెట్రో ప్రాజెక్టుతో ఎటువంటి అనుబంధం ఉండదు. ఈ ప్రక్రియ జూన్ 30 నాటికి పూర్తి కావచ్చని అంచనా. ఈ భారీ లావాదేవీకి ఐడీబీఐ క్యాపిటల్ టాన్సాక్షన్ అడ్వైజర్‌గా, సరఫ్ అండ్ పార్టనర్స్ లీగల్ అడ్వైజరీగా వ్యవహరించాయి. హైదరాబాద్ మెట్రో ప్రయాణం 2010లో ప్రారంభమైంది. మొదట మేటాస్ కన్సార్షియం ఈ టెండర్ పొందినా, సత్యం కుంభకోణం తర్వాత అది రద్దు అయ్యింది. 2010లో జరిగిన రెండో టెండర్లలో ఎల్ అండ్ టీ అత్యంత తక్కువ కోట్ చేసి ప్రాజెక్టును దక్కించుకుంది. అప్పట్లో ఇది ప్రపంచంలోనే అతి పెద్ద పీపీపీ ప్రాజెక్టుగా గుర్తింపు పొందింది. 71 కిలోమీటర్ల మేర ప్రాజెక్టు అంచనా వ్యయం మొదట 12, 132 కోట్లు కాగా, పూర్తి అయ్యే సరికి ఇది పెరిగింది. బ్యాంకుల నుంచి 11, 478 కోట్ల రుణం, ఎల్ అండ్ టీ వాటా 3,440 కోట్లుగా ఉంది. మొదటి దశ 2017నవంబర్ 29న ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం 69.2 కిలోమీటర్ల మేర మూడు కారిడార్లలో సేవలు అందుతున్నాయి.

**ప్రభుత్వ స్వాధీన నిర్ణయానికి కారణాలు ఇవే**

ఎల్ అండ్ టీ ఈ ప్రాజెక్టు నుంచి వైదొలగడానికి, ప్రభుత్వం దీనిని స్వీకరించడానికి బలమైన కారణాలు ఉన్నాయి. కోవిడ్ సమయంలో ఆరు నెలలపాటు మెట్రో నిలిచిపోవడంతో ప్రాజెక్టు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయింది. ప్రభుత్వం అప్పట్లో 900 కోట్ల వడ్డీ లేని రుణాన్ని కూడా ఇచ్చింది. మొదట 35 ఏళ్ల ఒప్పందం ఉండగా, దానిని 2072 వరకు అంటే మరో పాతికేళ్లు పొడిగించారు. అయితే ఆర్థిక ఒత్తిడి కారణంగా ఎల్ అండ్ టీ తప్పుకోవాలని భావించింది. మొదటి దశ ప్రైవేటు వద్ద, రెండో దశ ప్రభుత్వం వద్ద ఉంటే నిర్వహణలో ఇబ్బందులు వస్తాయని ప్రభుత్వం భావించింది. ఇప్పుడు రెండు దశలూ ప్రభుత్వ పర్యవేక్షణలోనే ఉండటం వల్ల సమగ్ర రవాణా వ్యవస్థను నిర్మించడం సులభమవుతుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోలో నిత్యం సగటున 4.50 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. ఇప్పటి వరకు 86 కోట్ల ప్రయాణాలు నమోదు అయ్యాయి. మెట్రో ప్రభుత్వపరమవ్వడం వల్ల భవిష్యత్‌లో కొత్త మెట్రో లైన్ల నిర్మాణం పాత కారిడార్ల అనుసంధానం వేగవంతం అవుతుంది. ప్రయాణికుల అవసరాలు అనుగుణంగా ఛార్జీలు, సమయపాలన, ఇతర సదుపాయాలపై ప్రభుత్వం పూర్తి నిర్ణయాధికారం కలిగి ఉంటుంది. సీఎం రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు అయిన ఫ్యూచర్ సిటీకి మెట్రోను అనుసంధానించే ప్రక్రియ మరింత సులభతరం చేయవచ్చు.

## మెడికల్ మాఫియా

# అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

### - ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా సమితి డిమాండ్

నరసరావుపేట : పల్నాడు జిల్లాలో జరుగుతున్న మెడికల్ మాఫియా అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్యాలయము ఎదుట నిరసన వ్యక్తం చేసి కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహంకాళి సుబ్బారావు,సుభాని మాట్లాడుతూ జిల్లాలో ఈ మధ్యకాలంలో హాస్పిటల్స్ మరియు కొంతమంది మెడికల్ స్టోర్లు ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘిస్తూ, ధనార్జన ధ్యేయంగా నకిలీ మందులు అమ్ముతున్నారని ఈ విషయం డ్రగ్ అధికారులకు తెలిసిన నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తున్నారని వారన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులు ప్రజారోగ్యాన్ని సేవగా భావించకుండా వ్యాపారంగా మార్చి దోపిడికి పాల్పడుతున్నారని వారన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల బలహీనతను ఆసరాగా చేసుకొని అవసరానికి మించిన బిల్లులు వేయటం, అవసరంలేని పరీక్షలు మరియు చికిత్సలు చేయించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని దెబ్బతిస్తున్నారు. ఇక మరోవైపు జిల్లాలో కొంతమంది మెడికల్ స్టోర్లు చట్టాలను పక్కనపెట్టి ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తుమందుల విక్రయం, అనుమతి లేని అబార్షన్ మాత్రల రహస్య అమ్మకాలు లైసెన్స్ లేకుండా మెడికల్ షాపులు నిర్వహణ వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు అని అన్నారు. ఈ పరిస్థితి సాధారణ ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుంది. కాబట్టి ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. లైసెన్స్ లేని మెడికల్ స్టోర్లను తక్షణమే సీజ్ చేయాలి. అన్ని మెడికల్ షాపులు, ప్రైవేట్ హాస్పిటల్స్ పై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చట్టపరమైన చర్య తీసుకోవాలి, మెడికల్ షాపులో రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారా అనేదానిపై అధికారులు పరిశీలన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మల్లికార్జున, నాగరాజు, బొంత పృథ్వీ, కె.దుర్గా, జగదీష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణత

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి ఫలితాలు విడుదల అయ్యాయి. మంత్రి నారా లోకేష్ ఏపీ ఎస్సెస్సీ (10వ తరగతి) ఫలితాలను ఎక్స్ వేదికగా విడుదల చేశారు. ఈ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్, మనమిత్ర వాట్సప్, లీప్ యాప్ ద్వారా పదో తరగతి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. అలాగే టీవీ9 తెలుగు వెబ్‌సైట్ ద్వారా కూడా చూడొచ్చు.. విద్యార్థులు నేరుగా తమ హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలను పొందొచ్చు. ఏపీ పదో తరగతిలో 85.25శాతం (గత ఏడాది 81.14% నుండి) ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికల ఉత్తీర్ణత 87.90 శాతం కాగా.. బాలుర ఉత్తీర్ణత 82.68 శాతంగా ఉంది. ఏపీలో మొత్తం 12,089 పాఠశాలల్లో చదువుతున్న 6 లక్షల 20వేల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. బాలురు కంటే బాలికల ఉత్తీర్ణత శాతం 5.22 శాతం ఎక్కువగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం 78.39%కి పెరిగింది.. గత ఏడాది 72.8% మాత్రమే నమోదైంది.అత్యధికంగా పార్వతీపురం మన్యం జిల్లాల్లో 96.07 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. అత్యల్పం అల్లూరు సీతారామరాజు జిల్లా 57.02 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రాష్ట్రంలో 2161 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు వచ్చే 25 నుండి జూన్ 4 తేదీ వరకు సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు.

**ఫెయిల్ అయిన వారు నిరాశ చెందవద్దు..**

టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ.. మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈసారి ఉత్తీర్ణులు కాలేకపోయిన వారు దయచేసి నిరాశ చెందవద్దు.. కుటుంబాలు, ఉపాధ్యాయులు, సమాజం యొక్క మద్దతుతో, మీరు మరింత బలంగా తిరిగి విజయం సాధించగలరంటూ సూచించారు. మన విద్యార్థులే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు వెన్నెముక.. ప్రతి బిడ్డ విజయం సాధించేలా చూడటానికి తాము కట్టుబడి ఉన్నామంటూ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారీ పెట్టుబడులు, విప్లవాత్మక ప్రాజెక్టుల ద్వారా వార్తల్లో నిలుస్తుండటం నాకు ఎంతో గర్వకారణం. అయితే, ఒక మానవ వనరుల అభివృద్ధి (ఊఖీఆ) మంత్రిగా, ూాఆ ఫలితాల్లో కనిపిస్తున్న నిలకడైన పురోగతి తనకు అంతకంటే ఎక్కువ సంతృప్తిని ఇస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ పురోగతి మన విద్యార్థుల దృఢ సంకల్పాన్ని, అలాగే ఉపాధ్యాయులు, కుటుంబాల బలమైన మద్దతును ప్రతిబింబిస్తుందన్నారు.

**మే 25 నుంచి సప్లిమెంటరీ**

మే 25 నుంచి.. ఏపీలో టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 25 నుంచి జూన్ 4 వరకు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. పరీక్ష ఫీజు మే 1 నుంచి 9 వరకు చెల్లించుకోవచ్చని తెలిపింది. రూ.50 లేట్ ఫీజుతో మే 25 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అలాగే రీకౌంటింగ్‌కు (సబ్జెక్టుకు రూ.500), రీ వెరిఫికేషన్‌కు (సబ్జెక్టుకు రూ.1,000) మే 1 నుంచి 7 వరకు అప్లై చేసుకోవచ్చని పేర్కొంది.ఇక పదో తరగతి ఫలితాలను ఏపీలో గురువారం విడుదల చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఫలితాలను ప్రకటించారు. ఈసారి మొత్తం 85.25 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 87.90 శాతంతో బాలుర (82.68 శాతం) కంటే మెరుగైన ఫలితాలు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 78.39 శాతం ఉత్తీర్ణత నమోదవగా, గత ఏడాది ఇది 72.8 శాతంగా ఉంది.

**ఓపెన్ టెన్త్ ఫలితాలు రిలీజ్**

రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ పబ్లిక్ పరీక్షలు మార్చి 16, 2026వ తేదీ నుంచి మార్చి 28, 2026వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరిగాయి. పదో తరగతి పరీక్షలకు మొత్తం 24,949 మంది హాజరుకాగా ఇందులో 6,277 మంది (25.12 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు 55,048 మంది హాజరుకాగా.. ఇందులో 23,755 మంది (43.15 శాతం) ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతిలో కోనసీమ జిల్లా 83.07 శాతం అత్యధికంగా ఉత్తీర్ణత సాధించగా.. బాపట్ల 01.03 శాతం అత్యంత తక్కువగా ఉత్తీర్ణత నమోదైంది.

ఇక ఒఖూూా మే నెలలో మరోమారు ఫెయిలైన విద్యార్థుల కోసం పరీక్షలు నిర్వహించనుంది. ఈ పరీక్షలు మే 25, 2026వ తేదీ నుంచి జూన్ 1, 2026వ తేదీ వరకు జరుగుతాయి. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 2, 2026 నుంచి జూన్ 6, 2026వ తేదీ వరకు జరుగుతాయి. ఈ పరీక్షలకు ఫీజు మే 2, 2026వ తేదీ నుంచి మే 11, 2026వ తేదీ వరకు చెల్లించవచ్చు. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

# విత్తన కంపెనీ ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమీక్ష

### నాణ్యమైన విత్తనాలనే రైతులకు అందుబాటులో ఉంచాలి - నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి



హైదరాబాద్ : సచివాలయంలో వ్యవసాయశాఖ, సీడ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ మరియు విత్తన కంపెనీ ప్రతినిధులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. వానాకాలం (ఖరీఫ్) 2026 సాగు సన్నాహకంలో భాగంగా, వచ్చే ఖరీఫ్ సీజన్కు సంబంధించి విత్తనాల లభ్యతను కంపెనీల వారీగా, పంటల వారీగా సమీక్షించారు.రైతులకు నాణ్యమైన, అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలే అందుబాటులో ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. వానాకాలం 2026లో రాష్ట్రంలో సుమారు 134.66 లక్షల ఎకరాల్లో సాగు జరిగే అవకాశముండగా, దానికి 19.42 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని అంచనా. ప్రస్తుతం రాష్ట్రంలో 38.21 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవసరానికి దాదాపు రెండింతలు నిల్వలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. పత్తి సాగు విషయంలో సుమారు 52 లక్షల ఎకరాల లక్ష్యంతో, రైతులకు అవసరమైన 104 లక్షల ప్యాకెట్లకు బదులుగా 212.11 లక్షల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు వివరించారు. గత సంవత్సరం వినియోగంతో పోలిస్తే ఈ సంవత్సరం అధిక నిల్వలు రైతులకు విశ్వాసాన్ని కలిగిస్తాయని మంత్రి పేర్కొన్నారు. హైబ్రిడ్ విత్తనాల లభ్యతపై ప్రత్యేకంగా చర్చిస్తూ, రైతుల అవసరాలకు అనుగుణంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న విత్తనాలను ప్రాధాన్యంగా సరఫరా చేయాలని మంత్రి సూచించారు. విత్తనాల నాణ్యతపై ఎలాంటి రాజీ పడకూడదని, సీడ్ టెస్టింగ్ ల్యాబ్ల ద్వారా నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు.నాణ్యత లేని విత్తనాల తయారీ, విక్రయాలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గతంలో సబ్‌స్టాండర్డ్ విత్తనాలపై కేసులు నమోదు చేసి లైసెనులు రద్దు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ప్రతి నెలాఖరులో కంపెనీలు తమ స్టాక్ వివరాలను ప్రభుత్వానికి అందజేయాలని, సెల్ఫ్ సర్టిఫైడ్ విత్తనాల వల్ల నష్టం కలిగితే కంపెనీలే భరించాలని సూచించారు. విత్తనాల సరఫరా వ్యవస్థలో పారదర్శకత పెంచేందుకు లైసెన్సింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి పేర్కొన్నారు. ఊూ ఫెయిల్ అయిన పత్తి విత్తనాలను పూర్తిగా వినియోగానికి అనర్హంగా ప్రకటించి రైతులకు చేరకుండా నిరోధించాలని ఆదేశించారు. అదేవిధంగా కో మార్కెటింగ్ విధానంలో ఏ కంపెనీ విత్తనాన్ని, ఏ కంపెనీ, ఏ పేరుతో అమ్ముతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని, సీడ్ యాక్ట్ లో ఉన్న కొన్ని లోపాలను కంపెనీలు అవకాశంగా మార్చుకొని రైతులను మభ్యపెట్టే ప్రయత్నాలను తమ ప్రభుత్వం ఉపేక్షించదని తెలిపారు. అవసరమైతే కో మార్కెటింగ్ పూర్తి రద్దుచేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

# భారత్ కు చేరుకున్న అపురూప కళాఖండాలు

న్యూఢిల్లీ : అంతర్జాతీయ స్మగ్లింగ్ ముఠాల చెర నుంచి విముక్తి పొంది, సుమారు రూ. 117 కోట్లు విలువైన 657 అపురూప కళాఖండాలు తిరిగి భారతదేశానికి చేరుకున్నాయి. న్యూయార్క్‌లోని మాన్హాటన్ జిల్లా అటార్నీ కార్యాలయం ఈ చారిత్రక సంపదను భారత కాన్సులేట్ ప్రతినిధి రాజలక్ష్మి కదమ్‌కు అధికారికంగా అప్పగించింది. తిరిగి వచ్చిన వస్తువులలో కొన్ని అత్యంత విలువైన, చారిత్రక ప్రాధాన్యత కలిగిన శిల్పాలు ఉన్నాయి:

అవలోకితేశ్వరుని కంచు విగ్రహం: దీని విలువ సుమారు 2 మిలియన్ డాలర్లు. 1982లో రాయ్‌పూర్‌లోని మ్యూజియం నుండి దొంగిలించిన ఈ విగ్రహాన్ని, 2025లో న్యూయార్క్‌లోని ఒక ప్రైవేట్ సేకరణ నుండి అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

రెడ్ ఐరన్‌స్టోన్ బుద్ధ విగ్రహం: దీని విలువ సుమారు 7.5 మిలియన్ డాలర్లు. ఇది కపూర్ నెట్‌వర్క్ ద్వారా అక్రమంగా అమెరికాకు చేరింది.

నాట్య గణేశుడి విగ్రహం: 2000 సంవత్సరంలో మధ్యప్రదేశ్‌లోని ఒక ఆలయం నుండి దొంగిలించిన ఈ శిల్పాన్ని, నకిలీ పత్రాలతో 2012లో వేలం వేశారు. అంతర్జాతీయ స్మగ్లర్ సుభాష్ కపూర్, దోషిగా తేలిన నాన్సీ వీనర్లకు సంబంధించిన నెట్‌వర్క్‌లపై జరిపిన సుదీర్ఘ దర్యాప్తులో ఈ వస్తువులు వెలుగుచూశాయి. 2012 నుండి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఇన్వెస్టిగేషన్స్ , పురావస్తు అక్రమ రవాణా నిరోధక విభాగం (యఔ) సంయుక్తంగా ఈ ముఠాలను వెంబడిస్తున్నాయి. "భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న ఈ అక్రమ రవాణా నెట్‌వర్క్‌ల పరిధి చాలా పెద్దది. దొంగిలించిన మన సంపదను తిరిగి తీసుకురావడానికి ఇంకా నిరంతర కృషి అవసరం," అని జిల్లా అటార్నీ ఆల్విన్ ఎల్ బ్రాగ్ జూనియర్ పేర్కొన్నారు.మాన్హాటన్ యఔ విభాగం ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 36 దేశాలకు చెందిన 5,900కు పైగా వస్తువులను తిరిగి అప్పగించింది. వీటి మొత్తం విలువ 485 మిలియన్ డాలర్ల పైమాటే. భారతదేశంలో ఇప్పటికే శిక్ష అనుభవిస్తున్న సుభాష్ కపూర్‌ను అమెరికాకు అప్పగించే ప్రక్రియ కూడా కొనసాగుతోంది. ఈ భారీ ఆపరేషన్ భారత్ –అమెరికా దేశాల మధ్య సమన్వయం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. మన ప్రాచీన కళా సంపదను కాపాడుకోవడంలో సంఘటన మరోసారి నిరూపించింది.

# రేణుక ఏడాదిన్నరలో ముగ్గురిని మార్చింది

### పైగా ప్రైవేట్ వీడియోలు.. కన్నీళ్లు పెట్టిస్తున్న భర్త లెటర్..

హైదరాబాద్ : నా భార్య రేణుకకు ఏలోటు రాకుండా చూసుకున్నా.. కానీ.. ఆమె ఏడాదిన్నరలోనే ముగ్గురితో వివాహేతర సంబంధం పెట్టుకుంది.. అంతేకాకుండా.. ప్రైవేట్ వీడియోలను రికార్డు చేసుకోగా.. ఓ లవర్ దానిని ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేశాడు. ఆ దారుణాలను చూసి నేను ఎలా తట్టుకోగలగాలి.. అసలు రేణుకకు అసలు ఏం కావాలి.. ప్రేమనా లేక శృంగారమా..? " అంటూ ఓ భర్త.. ఏకంగా 19 పేజీల సూసైడ్ నోట్ రాసి.. ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య అరాచకాలకు మరో భర్త బలైపోయిన సంఘటన హైదరాబాద్ నగరంలో సంచలనంగా మారింది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సీతారాం ఆ లేఖలో ప్రస్తావించిన విషయాలు సంచలనంగా మారాయి.. ఏ అమ్మాయి కూడా అలా చేయవద్దంటూ సీతారాం తన వేదనను లేఖ రూపంలో పంచుకున్నాడు. ఏపీలోని మార్కాపురానికి చెందిన సీతారాం, నంద్యాలకు చెందిన రేణుకకు 2018లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాచుపల్లిలో నివాసం ఉండేవారు.. ఈ క్రమంలోనే.. భార్య వివాహేతర సంబంధాలు బయటపడటం, ఇన్‌స్టాలో వీడియోలు బయటపడటంతో ఫిబ్రవరిలో ట్యాంక్‌బండ్ లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే.. సీతారాం తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా సంచలన విషయాలు వెలుగుచూశాయి. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సీతారాం రాసిన 19 పేజీల సూసైడ్ లేఖను స్వాధీనం చేసుకున్నారు.తన భార్య వివాహేతర సంబంధాలే తన చావుకు కారణం అంటూ సీతారాం లేఖలో ప్రస్తావించాడు.. 19 పేజీల్లో రేణుక వివాహేతర సంబంధాలపై పూర్తి విషయాలు రాశాడు.. రేణుక ముగ్గురితో వివాహేతర సంబంధం పెట్టుకుందని.. ఏడాదిన్నరలోనే ముగ్గురితో వివాహేతర సంబంధం నడిపిందని తెలిపాడు. ఒకరితో ప్రైవేట్‌గా ఉన్న సమయంలో ఆ వీడియోలను రికార్డ్ చేసిందని తెలిపాడు.."ఒక అమ్మాయి ప్రైవేట్ వీడియోలను రికార్డ్ చేయడం ఏంటి? రమణ అనే వ్యక్తి ఆ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు.. అవి చూసి నేను ఎలా తట్టుకోవాలి? అవి చూశాకే తెలిసింది నా భార్య నిజస్వరూపం.. నా భార్యకు ఏలోటు రాకుండా చూసుకున్నా.. కానీ ఆమె నాకు నమ్మక ద్రోహం చేసింది".. అంటూ సూసైడ్ లెటర్‌లో సీతారాం ఆవేదన వ్యక్తంచేశాడు.. తాను ఇంట్లో లేని సమయంలో రమణ పలుమార్లు ఇంటికి వచ్చి రేణుకతో గడిపాడని..

# ఢిల్లీలో ఏపీ భవన్

### అమరావతికి రైతులకు గుడ్ న్యూస్ - కేబినెట్ కీలక నిర్ణయాలు

విజయవాడ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ భేటీ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి, సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసింది. రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేబినెట్ భారీ నిధులను కేటాయించింది. దాదాపు రూ. 2,540 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. ఇందులో కృష్ణానది వరద రక్షణ పనులు, సచివాలయ భవనాల గ్లాస్ క్లాడింగ్ పనులు ప్రధానమైనవి. అలాగే, రాజధాని ప్రాంతంలో అడ్డంకిగా ఉన్న విద్యుత్ లైన్ల రీరూటింగ్ కోసం రూ. 1,180 కోట్లు , అసెంబ్లీ పరిసరాల్లో సివిల్ పనుల కోసం రూ. 798 కోట్లు కేటాయించింది. ఉండవల్లి జోన్ మౌలిక వసతుల కోసం మరో రూ. 580 కోట్లు మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.రాజధాని కోసం భూములిచ్చిన రైతుల విషయంలో కేబినెట్ సానుకూల నిర్ణయాలు తీసుకుంది. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణలు చేస్తూ, మెట్ట భూములకు ఎకరాకు రూ. 40,000 , జరీబు భూములకు రూ. 60,000 చొప్పున కౌలు పెంచేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు, పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల గృహ యూనిట్ నిర్మాణ ఖర్చును పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక ఊరట లభించింది.

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్ల అంశంపై కేబినెట్ సానుకూలత వ్యక్తం చేసింది. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 2000 బ్యాచ్‌కు చెందిన 385 మంది కానిస్టేబుళ్లను హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనితో పాటు, రాష్ట్రంలో న్యాయ వ్యవస్థను బలోపేతం చేసేందుకు హైకోర్టు , జిల్లా కోర్టుల్లో 21 కొత్త పోస్టుల సృష్టికి ఆమోదముద్ర వేసింది. ఢిల్లీలో కొత్త ఏపీ భవన్ నిర్మాణానికి రూ. 124.5 కోట్లు కేటాయించారు. ప్రకాశం జిల్లాలో ఇండస్ట్రియల్ హబ్‌కు భూమి కేటాయింపు మరియు మార్క్‌ఫెడ్‌కు రూ. 1,800 కోట్ల రుణ హామీ వంటి నిర్ణయాలు తీసుకున్నారు. అజెండా అంశాల అనంతరం జరిగిన రాజకీయ చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కొందరు మంత్రుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం వద్దు, తప్పులు చేస్తే హెడ్‌లైన్స్‌లోకి వెళ్తారు జాగ్రత్త అంటూ ఘాటుగా హెచ్చరించారు. పాలనలో పారదర్శకత ఉండాలని, అధికారులు , మంత్రుల మధ్య సమన్వయం లోపిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన పాలన ద్వారానే మళ్ళీ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని దిశానిర్దేశం చేశారు. పెట్రోల్, డీజిల్ పై వైసీపీ ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డును దక్కించుకున్నందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడును మంత్రిమండలి ప్రత్యేకంగా అభినందించింది.

# కొండపైన దుకాణాలు నడుపుకునే వారంతా పేద మధ్యతరగతి కుటుంబాలే

- వారికి ఈ దుకాణాలే జీవనాధారం... దుకాణం నడిస్తేనే వారి కుటుంబం గడుస్తుంది........

-టెండర్ నిర్వహిస్తే ప్రస్తుతం ఉన్న పది దుకాణాలకు నిర్వహిస్తారా ? 114 దుకాణాలకు నిర్వహిస్తారా ? అని ప్రశ్నిస్తున్న దుకాణదారులు......

-ప్రస్తుతమున్న 10 దుకాణాలపై 114 కుటుంబాలతో పాటు ప్రత్యక్షంగా పరోక్షంగా 500 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి అంటున్న వ్యాపారులు.......

-టెండర్ నిర్వహిస్తే పది దుకాణాలకే నిర్వహించాల్సి ఉంటుందని అలా అయితే ఆ పది దుకాణాలు డబ్బున్న వారు , కార్పొరేట్ వ్యక్తుల చేతికే వెళ్లిపోవా ? ...

-డబ్బున్న వారి చేతికి పది దుకాణాలు వెళ్లిపోతే... దుకాణాలపైనే ఆధారపడి బతుకుతున్న వారి పరిస్థితి ఏమిటి ? అంటున్న వ్యాపారులు...

-గతంలో లాగానే కొంత మొత్తంలో అద్దె పెంచి రెన్యువల్ చేయాలని కోరుతున్న దేవస్థానం వ్యాపారులు......



యాదగిరిగుట్ట: మే 3 ప్రజా కలం ప్రతినిధి :

యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైన పూర్వం అరణ్యం లాగా ఉన్న సమయంలో, రవాణా సదుపాయం లేకున్నా భక్తుల కోసం కాలినడక మెట్ల మార్గం ద్వారా టెంట్ హౌస్ సామాగ్రి , పూజా ద్రవ్యములు , పాలు , పెరుగు, ఆహార పదార్థాలు లాంటి అనేక వస్తు సామాగ్రిని , సదుపాయాలను భక్తులకు అందిస్తూ స్వామివారిని నమ్ముకొని జీవిస్తున్న పేద మధ్య తరగతి కుటుంబాలు పెద్ద ఎత్తున ఉన్నాయి. కొండపైన దుకాణాల ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతున్న సుమారు 500 మందికి పైగా పేద మధ్యతరగతి కుటుంబాలను రోడ్డున పడేసే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని పలువురు కొండపైన దేవస్థానం వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ప్రతి సంవత్సరం 33 నుండి 50% పెంచి రెన్యువల్ చేసే విధానం రాష్ట్రంలోని అనేక దేవాలయాలలో ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇదే తరహాలో కొనసాగిందని వారు అన్నారు. దేవాదాయ శాఖ హిందూ రిలీజియన్ యాక్ట్ 30/87 నిబంధన ప్రకారమే ఈ రెన్యువల్ ప్రక్రియ జరుగుతుందని యాదగిరిగుట్ట దేవస్థానంలో దుకాణాల రెన్యువల్ అనేది కొత్తగా వచ్చింది ఏం కాదని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కొంతమంది తరచుగా పదేపదే కొండపైన దుకాణాలను టెండర్ నిర్వహించాలని అనడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు. 114 దుకాణాలకు గాను కొండపైన ప్రస్తుతం పది దుకాణాలే ఉన్నాయని అన్నారు. ఈ పది దుకాణాలపై 114 మంది దుకాణాల యజమానులతో పాటు పరోక్షంగా అందులో పని చేసేవారు కలిపి మొత్తం 500 మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఒకవేళ టెండర్ నిర్వహిస్తే పది దుకాణాలకే నిర్వహిస్తారా ? లేక 114 దుకాణాలకు నిర్వహిస్తారా ? అనేది ఫిర్యాదు చేస్తున్నవారు స్పష్టం చేయాలి అని కోరారు . 10 దుకాణాలకే టెండర్ నిర్వహిస్తే ఆ 10 దుకాణాలు ఇతర ప్రాంతాలకు చెందిన ధనవంతులు కార్పొరేట్ వ్యాపారుల చేతుల్లోకి వెళ్లిపోతాయని అన్నారు. ఇదే జరిగితే ప్రస్తుతం ఈ దుకాణాలపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్న సుమారు 500 ల పేద మధ్యతరగతి కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడతారని పలువురు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ దేవస్థానం దుకాణాలకు టెండర్లు నిర్వహిస్తే నిరుద్యోగులు ఐదు నుంచి పదిలక్షల రూపాయల డిపాజిట్ కట్టి కోట్ల రూపాయల అద్దెను చెల్లించ గలుగుతారా ? అంత స్తోమత వారికి ఉంటుందా అనేది ఆలోచించాలని వారు అంటున్నారు. దుకాణాలకు టెండర్ నిర్వహించడం అంటేనే ఏ ప్రాంతం వారైనా పాల్గొనవచ్చు అనేది దాని ఉద్దేశం అంటే ఆ దుకాణాలకు స్థానికులు కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన ధనవంతులు కార్పొరేట్ వ్యక్తులు టెండర్లు పాల్గొంటారు. దీనివల్ల ధనవంతులు కార్పొరేట్ వ్యక్తులైన ఇతర ప్రాంతాల వారికే ఆ దుకాణాలు దక్కుతాయి తప్ప స్థానికులకు ఆ దుకాణాలు దక్కవు అనేది స్పష్టం అవుతుందని పలువురు చెబుతున్నారు. అటువంటప్పుడు టెండర్ వేయడం వల్ల స్థానికులు నిరుద్యోగులకు లాభం ఎలా జరుగుతుంది ? టెండర్ నిర్వహించడం వల్ల ఇతర ప్రాంతాలకు చెందిన ధనవంతులు కార్పొరేట్ వ్యక్తులకే లాభం చేకూర్చినట్లు అవుతుంది కదా అని వారు అంటున్నారు. పేదలు నిరుద్యోగులు లక్షల కొద్దీ డిపాజిట్లు కట్టి లక్షలాది రూపాయల అద్దెను చెల్లించలేరని గుర్తుంచుకోవాలని వ్యాపారులు గుర్తు చేస్తున్నారు. టెండర్ వేస్తే బయట వ్యక్తుల చేతిలోకి దుకాణాలు వెళ్లిపోయి వారి కింద స్థానికులు కూలీలుగా పని చేయాల్సి వస్తుందని అంటున్నారు . కొండపైకి ఆర్టీసీ బస్సులను ఉచితంగా నడపడం వల్ల దేవస్థానానికి ప్రతినెల సుమారు రెండు కోట్ల రూపాయల చొప్పున సంవత్సరానికి 24 కోట్ల రూపాయల భారం పడుతుందని అన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైకి వచ్చే బస్సులలో మహిళలకు కూడా టికెట్ రుసుమును చెల్లిస్తుంది ఇది న్యాయమా ? దీనివల్ల దేవస్థానానికి భారం కాదా ? దేవాదాయ శాఖ కు సంబంధం లేని స్వర్ణ గిరి దేవాలయం వరకు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ ఇస్తూ పురుషులకు టికెట్ తీసుకుంటున్నారు. కొండపైకి వెళ్లే బస్సులలో కూడా మహిళలకు ఫ్రీగా ఇచ్చినా పురుషుల నుండి టికెట్ వసూలు చేయాలి కానీ ఎందుకు చేయడం లేదు దీనివల్ల దేవస్థానానికి నష్టమే కదా... కొండపైన దుకాణాల వల్ల దేవస్థానానికి లాభమే కానీ ఏనాడు నష్టం జరగలేదు . ఈ విషయాన్ని దుకాణాలు టెండర్ వేయాలని పదేపదే విమర్శిస్తున్న వారు గుర్తుంచుకోవాలి. అనాదిగా ఎంతో కాలం నుండి కొండపైన దుకాణాలను కష్టపడి నిర్వహిస్తున్న వారు స్థానికులైన పేదలు మధ్య తరగతి వారు నిరుద్యోగులే ఉన్నారు . వారంతా స్థానికులే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని వారు అంటున్నారు. దుకాణాలు టెండర్ వేయడం వల్ల స్థానికులకు కాకుండా బయటి వాళ్లకు కార్పొరేటు శక్తులకు దుకాణాలు వెళ్లిపోతాయి. ఇప్పటికే కొండపైన అనేక టెండర్లు కాంట్రాక్టర్లు బయట వారే ఉన్నారు. టెండర్ లైసెన్సు హక్కు పొంది అధిక వేలంపాట పాడినవారు లాభాలు ఉన్న సమయంలో వ్యాపారం నిర్వహించుకొని , నష్టాలు వచ్చే సమయాల్లో దేవస్థానం పై వదిలేస్తున్నారు . ఇలాంటివి అనేకం జరుగుతున్నాయి. ఇలా చేసే టెండర్ దారులను , ఆ కాంట్రాక్టర్లను పై ఏమీ మాట్లాడకుండా కేవలం స్థానికులే నిర్వహించుకుంటున్న దుకాణాలపైనే విమర్శలు చేయడం కక్ష సాధింపు చర్యలే అవుతుంది అని పలువురు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు దుకాణాలు నడుపుకోకూడదా ? స్థానికులు, నిరుద్యోగులు ఉపాధి పొందకూడదా ? అనేది వారు స్పష్టం చేయాలి అని అంటున్నారు. కేవలం 10 దుకాణాలకే టెండర్ నిర్వహించడం వల్ల అవి ఏమాత్రం స్థానికులకు రావు. బాగా డబ్బున్న బయట వారికే వస్తాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రస్తుతమును దుకాణాలను రద్దుచేసి టెండర్ వేస్తే 114 దుకాణదారులతో పాటు ప్రత్యక్షంగా పరోక్షంగా 500 మంది ఉపాధి కోల్పోయి వీధిన పడితే ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రస్తుతం ఉన్న దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారికి నష్టం జరిగితే ప్రస్తుతం టెండర్ నిర్వహించాలని కోరుతున్న వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని దుకాణదారులు అంటున్నారు. కొండపైన సంచార వ్యాపారం చేసుకునే వారు ముఖ్యంగా అరిసెలు అమ్ముకునే వారు, స్వామివారి నామాలు పెట్టేవారు ఇతర సంచార వ్యాపారులు టెండర్ వల్ల తీవ్రంగా నష్టపోతారని వారు అంటున్నారు . సంచార వ్యాపారులు వ్యాపారం చేసుకోలేరని వారి జీవనోపాధి కూడా దెబ్బతింటుందని చెబుతున్నారు. అదేవిధంగా కొండపైన పుస్తకాలు విక్రయించుకునేందుకు అదేవిధంగా హ్యాండీక్రాఫ్ట్స్ , చేనేత జౌళి శాఖ , హరే రామ హరే కృష్ణ సంస్థకు సంబంధించిన షోరూములు మరి కొంతమంది ఏండ్ల తరబడి లీజుకు తీసుకున్న వారిని ఎవరు ఏమీ అనడం లేదని వారు అంటున్నారు. పార్కింగ్ తలనీలాలను సేకరించుకునే కాంట్రాక్టు ఇలా పలు కాంట్రాక్టులు బయట వారు నిర్వహిస్తున్నారని వారు చెబుతున్నారు. గోదాముకు సరుకులు సరఫరా చేసే టెండర్లు గత 25 , 30 సంవత్సరాల నుండి ఒకే కంపెనీవారు దక్కించుకుంటున్నారు వారికి అనుకూలంగా కఠినతరమైన నిబంధనలు మార్చి ఇతరులు ఆ టెండర్లు దక్కించుకోకుండా ఎప్పటికీ వారికే దక్కేలా చేస్తున్నారని సమాచారం ఉంది మరి 25 , 30 సంవత్సరాలుగా ఈ టెండర్లు ఒకే కంపెనీ నిర్వహిస్తున్నప్పుడు స్థానికులమైన మాకు కొండపైన వ్యాపారాలు నడుపుకొని జీవించే హక్కు లేదా ? .... మొదటగా స్వామి వారు స్థానికులకే దేవుడు ఆ తర్వాతే బయటి వ్యక్తులకు స్థానికులకు ఉపాధి కల్పించకుండా బయటి వారికి టెండర్లన్నీ అప్పజెప్పితే ఎంతవరకు న్యాయం ?... చిలుకూరు దేవస్థానంలో స్థానికులకే దుకాణాలు ఇస్తుంటారు ఇది ముమ్మాటికి వాస్తవం... ఇప్పటికే చెప్పుల స్టాండు సెల్ఫోన్లు భద్రపరిచే కౌంటర్, దీపారాధన, పట్టు వస్త్రాలు విక్రయించే తదితర వ్యాపారాలు టెండర్ల ద్వారానే నిర్వహిస్తున్నారని తెలిపారు. అరిసెలు పండ్లు అమ్ముకునే సంచార వ్యాపారులు భక్తులకు నామాలు పెట్టేవారు చిలక జోస్యం కంప్యూటర్ దృశ్యం చేతి కి సంచార వ్యాపారులు నామమాత్రపు రుసుమును దేవస్థానానికి చెల్లిస్తూ సంవత్సరాల తరబడి కొనసాగుతున్నారు. వారికి కూడా టెండర్లు నిర్వహిస్తారా ? ... వీటన్నింటినీ వదిలిపెట్టి ఒక్క వ్యాపారులనే పదేపదే కొందరు ఎందుకు టార్గెట్ చేస్తున్నారని వారు ప్రశ్నించారు ? . దేవస్థానం ఆదాయం పెరగడానికి అనేక మార్గాలు ఉన్నాయని ముందుగా భక్తుల సౌకర్యాలను కొండపైన పెంచాలని అన్నారు. కొండపైన వసతి గదులు పెద్ద ఎత్తున నిర్మించి టాయిలెట్స్ సౌకర్యం తగిన విధంగా ఏర్పాటు చేస్తే కొండపైన పెద్ద ఎత్తున భక్తులు బస చేసే అవకాశం ఏర్పడుతుందని తద్వారా దేవస్థానానికి ఆదాయం పెరుగుతుందని దీంతో పాటుగా కాంట్రాక్టులు పొందిన వారికి కొండపైన వ్యాపారులకు సరైన వ్యాపారం జరిగి మేలు జరుగుతుందని అన్నారు . కొండపైన భక్తులకు వసతి సౌకర్యాలు పెంచే విషయంపై దృష్టి పెట్టాల్సి ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు కొండపైన వ్యాపారులు అద్దెను ఎగ్గొట్టిన సందర్భాలు లేవని డిఫాల్టర్లుగా మారిన సందర్భాలు లేవని వ్యాపారులు తెలిపారు. అద్దెన సక్రమంగా చెల్లిస్తూ ప్రతిసారి 30 నుంచి 50 శాతం మధ్య అద్దె పెంపుదలతో రెన్యువల్ చేయించుకుంటూ దేవస్థానానికి వ్యాపారులు ఆదాయం సమకూరుస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి కొండపైన దుకాణాలపైనే ఆధారపడి జీవిస్తున్న పేద మధ్యతరగతి వ్యాపారుల పొట్ట కొట్టే పనులు చేయకూడదని యాదగిరిగుట్ట కొండపైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వర్తక సంఘం వ్యాపారులు కోరుతున్నారు,

# ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

## పట్టించుకోని రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు

కూకట్ పల్లి, మే 03, ప్రజా కలం ప్రతినిధి:

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ షంషీగూడ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ మజీద్ గల్లి లైన్ బ్లాక్ నెంబర్ 143 నివాస గృహాల మధ్య తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ముక్కుమూసుకొని ఉండాల్సిన దుస్థితి నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత మూడు నెలలకు పైగా ఎల్లమ్మ బండ పరిసరాల్లో డ్రైనేజీ లీకేజీలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే వార్డు, మున్సిపల్ కార్యాలయంలో ఒకటికి రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం, సిబ్బంది నిర్వాకం శాపంగా మారిందని ఆ డివిజన్ ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రోడ్లపై చెత్తంతా నెలల తరబడి పేరుకపోవడంతో గాలి వీచిన సమయంలో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోందని, అప్పుడు ఇళ్లలో శ్వాస తీసుకోలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు. మురికి నీరు కాలనీలో రోడ్లపైనే పొంగి పొర్లుతూ ఉండటం వలన దోమలు, పందులు, స్వైర విహారం చేయడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ దుర్గంధం కారణంగా చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని తీవ్రమైన ఆవేదన వ్యకం చేస్తున్నారు. చుట్టు పక్కల వారు సైతం రాత్రి వేళల్లో వచ్చి ఇక్కడి చెత్తను పడేసి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు. ఈదురు గాలులకు చెత్తంతా ఇళ్లలోకి వస్తుండటం మరింత



ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొంటున్నారు. ఇక్కడ సరైన డ్రైనేజీ పైప్లైన్ వ్యవస్థ లేకపోవడం, తరచుగా డ్రైనేజీ లీకేజీలు, పూడిక తీయకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. స్థానిక ప్రజలు జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారలు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ సంబంధిత పారిశుధ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా ప్రయోజనం ఉండటం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఈ ప్రధాన సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# జలమండలిలో ఘనంగా 80వ INTUC స్థాపన దినోత్సవ వేడుకలు

## కార్మిక సంక్షేమమే ధ్యేయం-జి.సత్యజిత్ రెడ్డి




హైదరాబాద్: మే 3: ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ఐఎన్టీయుసి (INTUC) 80వ స్థాపన దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఐఎన్టీయుసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఐఎల్ఓ (ILO) సభ్యులు జి.సత్యజిత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్మిక వర్గ సంక్షేమం కోసం ఐఎన్టీయుసి చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న టీజేఈయూ (TJEU) ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఐఎన్టీయుసి నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ని చిత్తశుద్ధిని ప్రస్తావించారు. గతంలో జరిగిన ఆర్టీసీ కార్మికుల సమ్మె సమయంలో ప్రభుత్వం, కార్మికుల మధ్య సమన్వయం సాధించి, సమస్యల పరిష్కారానికి మార్గం చూపిన తీరును ఆయన గుర్తు చేశారు. ?జాతీయ అధ్యక్షుడు జి. సంజీవ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్ మొగుళ్ల రాజు రెడ్డి అద్భుత పనితీరుతో, ప్రధాన కార్యదర్శి ఆర్. డి. చంద్రశేఖర్ మార్గదర్శకత్వంలో ఐఎన్టీయుసి రాష్ట్రంలో మరింత బలోపేతమైందని ధీమా వ్యక్తం చేశారు. మొగుళ్ల రాజు రెడ్డి జలమండలిలో ఐఎన్టీయుసిని ప్రవేశ పెట్టిన తర్వాత కార్మికుల అనేక దీర్ఘకాలిక సమస్యలు కొలిక్కి వచ్చాయని పేర్కొన్నారు. రాబోయే జలమండలి ఎన్నికల్లో త్రిశూలం గుర్తుకు ఓటు వేసి, తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. మొగుళ్ల రాజు రెడ్డి నాయకత్వంలో మిగిలిన సమస్యలన్నీ త్వరలోనే పరిష్కారమవుతాయని, కార్మిక సంక్షేమానికి ఐఎన్టీయుసి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఈయూ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. రాజా, కార్మిక నేతలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనరేషనల్ ట్రామా పై రష్మిక షాకింగ్ కామెంట్స్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా రీసెంట్ గా చేసిన వ్యాఖ్యలు తల్లిదండ్రుల పెంపకం, పిల్లలపై అంచనాలు వంటి అంశాలపై సమాజంలో విస్తృత చర్చకు దారితీశాయి. పిల్లలను కనడమనేది కేవలం సహజ ప్రక్రియ మాత్రమే కాకుండా ఒక బాధ్యతతో కూడిన నిర్ణయం అని ఆమె అభిప్రాయపడ్డారు. అంతే కాదు, చాలా సందర్భాల్లో మనుషులు తమ వారసత్వాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతోనే పిల్లలను కనాలని భావిస్తారని, ఈ కోణంలో చూస్తే అది కొంతవరకు స్వార్థపూరిత ఎంపికగా కూడా కనిపిస్తుందని ఆమె వ్యాఖ్యానించారు. దీంతో రష్మిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా రష్మిక ముఖ్యంగా పిల్లలపై తల్లిదండ్రులు పెట్టే ఎమోషనల్ ప్రెజర్ గురించి ప్రస్తావించారు. చాలా కుటుంబాల్లో తల్లిదండ్రులు తాము సాధించలేని లక్ష్యాలను పిల్లల ద్వారా సాధించాలని ప్రయత్నించడం కామన్ అయిపోయిందని ఆమె పేర్కొన్నారు. తమ గత అనుభవాలు, బాధలు, ఆశలు అన్నీ కలిపి పిల్లలపై మోపడం వల్ల వారి వ్యక్తిత్వం దెబ్బతింటుందని హెచ్చరించారు. పిల్లలు తల్లిదండ్రుల కలల్ని నెరవేర్చడానికి పుట్టరని, వారు తమ సొంత లక్ష్యాలతో, వ్యక్తిత్వంతో ఎదగాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. ఇక జనరేషనల్ ట్రామా అనే అంశాన్ని కూడా రష్మిక ప్రస్తావించడం చర్చకు కొత్త కోణాన్ని తీసుకొచ్చింది. ఒక తరం ఎదుర్కొన్న భావోద్వేగ గాయాలు, అసురక్షిత భావాలు తదుపరి తరానికి అనుకోకుండా బదిలీ అవుతుంటాయని, వాటిని పరిష్కరించకుండా ముందుకు సాగితే పిల్లలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆమె హెచ్చరించారు. తల్లిదండ్రులు ముందుగా తమ సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించుకోవాలని, అప్పుడు మాత్రమే పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించగలరని ఆమె సూచించారు. ప్రేమ అనేది పిల్లల సక్సెస్‌లపై ఆధారపడకూడదని, అది నిరుపాధికంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. పిల్లలు పుట్టమని అడగరని, మనమే వారిని ఈ ప్రపంచంలోకి తీసుకువస్తామని, అలాంటప్పుడు వారిని ఎంతో అపురూపంగా చూసుకోవాలని, పిల్లల్ని తమ ఆశయాలను నెరవేర్చేవారిలా కాకుండా, స్వతంత్ర వ్యక్తులుగా చూడాలని ఆమె సూచించారు. అయితే ఈ కామెంట్స్ కు విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఆమె అభిప్రాయాలను సమాజంలో మార్పుకు దారితీసే ధైర్యమైన ఆలోచనగా అభివర్ణిస్తుంటే, మరికొందరు సంప్రదాయ కుటుంబ విలువలకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శిస్తున్నారు. మొత్తంగా చూస్తే, రష్మిక మందన్న చేసిన వ్యాఖ్యలు తల్లిదండ్రుల పెంపక విధానాలపై కొత్త ప్రశ్నలను లేవనెత్తాయి. పిల్లలను ఒక బాధ్యతగా మాత్రమే కాకుండా, స్వతంత్ర వ్యక్తులుగా గౌరవించే దిశగా ఆలోచించాలని ఆమె సూచన కనిపిస్తోంది.

# చీరకట్టులో తడి అందాలతో ఆకట్టుకుంటున్న హీరోయిన్!



సినిమాలలో అవకాశాలు లేకపోతేనేమ్ సోషల్ మీడియా ద్వారా అభిమానులకు చేరువ అవ్వచ్చు కదా అనే కోణంలో సెలబ్రిటీలు కూడా అందాలు ఆరబోస్తూ ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా అమ్మడి అందాలకు ఫాన్స్ ఫిదా అవ్వడమే కాకుండా ఫాలోవర్స్ గా కూడా మారుతున్నారు. ఇకపోతే అలా అందాలతో ఆకట్టుకుంటూ తడి అందాలతో చీరకట్టులో నెటిజన్స్ కి చెమటలు పట్టించిన బ్యూటీ నందిని రాయ్. ఈమె అసలు పేరు నీలం గౌప్రాణీ. తాజాగా తనకి ఇన్స్టాగ్రామ్ ఖాతా ద్వారా చీరకట్టులో రెండు జడలు వేసుకొని అందాలు ఆరబోస్తూ ఫోటోను పంచుకుంది. తెల్లచీరలో అందాలు ఆరబోస్తూ.. ఒక చేతిలో చెట్టు కొమ్మను పట్టుకొని.. మరొక చేతిలో మల్లెపూలు పట్టుకొని అభిమానులను తన అందాలతో ఉక్కిరి బిక్కిరి చేసింది. ఈ ఫోటోని అభిమానులతో పంచుకుంటూ..” నేను చీర కట్టుకునే విధానంలో కవిత్వం ఉంది”అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. మొత్తానికి అయితే చాలా అందంగా ముస్తాబయి.. తడి అందాలతో వేసవి వేళ తొలకరి జల్లుల్లో తడుస్తూ మెస్మరైజ్ చేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం నందిని షేర్ చేసిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

# కల్కి సీక్వెల్ ఎంతవరకు వచ్చింది?




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం కల్కి 2898 ఏడీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా రూ. 1000 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన ఆ మూవీ.. ఇండియన్ సినిమాను కొత్త స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ ఎలా ముందుకు సాగుతోంది? ప్రభాస్ నుంచి ఎలాంటి సర్ప్రైజ్ లు ఉండబోతున్నాయి? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ రూపొందిస్తున్న ఆ సీక్వెల్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇప్పటికే కొంత భాగం పూర్తవ్వగా, తాజాగా మరో కీలక షెడ్యూల్ ప్రారంభమైనట్లు సమాచారం. ముఖ్యంగా కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ పై కొన్ని ముఖ్యమైన సన్నివేశాలు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. మొదటి భాగంతో పోలిస్తే వీరి పాత్రలకు ఈసారి మరింత స్పేస్ ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా వీరిద్దరూ ప్రభాస్ తో కలిసి వచ్చే సీన్స్ సినిమాకు హైలైట్ గా నిలిచే అవకాశముంది. ఇప్పుడు ఆ షెడ్యూల్ లో ప్రభాస్ కూడా జాయిన్ కానున్నారని టాక్ వినిపిస్తోంది. మొదటి భాగంలో ప్రభాస్ రెండు వేరియేషన్స్ లో కనిపించారు. భైరవగా ప్రధాన కథను నడిపించిన ఆయన, కర్ణుడిగా కేవలం కొన్ని నిమిషాలే కనిపించినా మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. అయితే సీక్వెల్ లో కర్ణుడి పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఉండబోతుందని సమాచారం. దాదాపు అరగంట పాటు ఆ పాత్రను చూపించేలా ప్లాన్ చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో ప్రభాస్ నుంచి మరో కొత్త లుక్ కూడా ఉండొచ్చని టాక్ వినిపిస్తోంది. అదే సినిమాకు బిగ్ సర్ప్రైజ్ ఎలిమెంట్ గా మారుతుందని ప్రచారం జరుగుతోంది. కొన్నిరోజులుగా హైదరాబాద్ లోని భారీ సెట్లలో ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. ఈ నెలలోనే ప్రభాస్ పై కీలక యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ప్రభాస్ మరోవైపు స్పిరిట్, ఫౌజీ వంటి ప్రాజెక్టులతో కూడా బిజీగా ఉన్నారు. అయినప్పటికీ కల్కి సీక్వెల్‌ను వేగంగా పూర్తి చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వైజయంతీ మూవీస్ అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఆ చిత్రానికి సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్నారు. హాలీవుడ్ రేంజ్ విజువల్స్, అద్భుతమైన ప్రొడక్షన్ వాల్యూస్ తో రూపొందుతున్న ఆ సీక్వెల్ పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో సీక్వెల్ కు సంబంధించి టైటిల్ విషయంలో ఆసక్తికరమైన ప్రచారం సాగుతోంది. కర్ణ 3102 బీసీ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. మహాభారతంలోని కర్ణుడి పాత్ర చుట్టూ తిరిగే అవకాశం ఉండటంతో టైటిల్ కు ప్రాధాన్యం ఇస్తున్నారనే చర్చ జరుగుతోంది. అయితే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. ఏదేమైనా కల్కి సీక్వెల్ కేవలం కథ పరంగా మాత్రమే కాకుండా, విజువల్స్ పరంగా కూడా మరింత గ్రాండ్ గా ఉండబోతుందని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రభాస్ నుంచి వచ్చే సర్ప్రైజ్ ఎలిమెంట్స్ ఆ చిత్రాన్ని మరో స్థాయికి తీసుకెళ్లే అవకాశముంది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

# స్టన్నింగ్ లుక్ లో సెల్ఫీ ఫోజులతో ఆకట్టుకుంటున్న బుట్ట బొమ్మ!



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో బుట్ట బొమ్మగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న పూజా హెగ్డే గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకట్టుకొని ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ గత కొంతకాలంగా సరైన అవకాశాలు లేక వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక ఒక్క హిట్ కోసం ఎదురుచూస్తోంది. ప్రస్తుతం హిందీలో, తమిళ్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె ఇటు ఇంస్టాగ్రామ్ వేదికగా కూడా అందాలు ఆరబోస్తూ మరింత ఫాలోయింగ్ పెంచుకునే పనిలో పడింది. అందులో భాగంగానే తాజాగా బ్లూ అవుట్ ఫిట్ లో సెల్ఫీ ఫోజులతో షేర్ చేసిన కొన్ని ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మిడ్ నైట్ బ్లూ ఎంబ్రాయిడరీ లెహంగా ధరించిన ఈమె.. స్ట్రా ప్లేస్ బ్లౌజ్ ధరించి, డైమండ్ చౌకర్ తో.. సహజ సిద్ధమైన స్ట్రెయిట్ హెయిర్ తో తన అద్భుతమైన మేకోవర్ ను పూర్తి చేసింది. వ్యానిటీ మిర్రర్లో సెల్ఫీ ఫోజులతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి .ఇదిలా ఉండగా ఈమె హిందీలో హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటిస్తోంది. జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ఇటీవల ఈ సినిమా నుండి విడుదలైన వావ్ పాట ఇప్పటికే లక్షలాది వీక్షణలను దాటి అన్నిచోట్ల ట్రెండింగ్ లో నిలిచింది. బాలీవుడ్ లోనే కాకుండా ఇటు సౌత్ లో కూడా ఈ పాటకు విపరీతమైన రెస్పాన్స్ లభిస్తోంది. ఇందులో ఈమెతో పాటు మృణాల్ ఠాకూర్ కూడా హీరోయిన్గా నటిస్తోంది.

# సిల్క్ చీరలో క్లాసిక్ లుక్ తో మెస్మరైజ్ చేస్తున్న బ్యూటీ!



అందం అభినయంతో ఆకట్టుకుంటూ అవకాశాలు అందుకుంటూ.. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ దూసుకుపోతున్నారు హీరోయిన్లు. సినిమాల ద్వారానే కాకుండా ఇటు సోషల్ మీడియా ద్వారా కూడా అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు.. ఈ క్రమంలోనే తన అందాలతో మెస్మరైజ్ చేస్తూ నడుము అందాలతో గిలిగింతలు పెట్టేస్తోంది బన్నీ బ్యూటీ శ్రద్ధాదాస్. అల్లు అర్జున్ హీరోగా వచ్చిన ఆర్య 2 సినిమాలో అల్లు అర్జున్ ని ప్రేమించే అమ్మాయి పాత్రలో చాలా చక్కగా ఒదిగిపోయింది ఈ ముద్దుగుమ్మ. అందులో ఈమె పెర్ఫార్మెన్స్ కి మంచి మార్కులే పడ్డాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ్ అయిపోయిన శ్రద్ధాదాస్ తాజాగా లేటెస్ట్ ఫోటోషూట్ ను అభిమానులతో పంచుకుంది. ఇంస్టాగ్రామ్ వేదికగా క్రీం కలర్ సిల్క్ చీర కట్టుకొని అందాలతో హొయలు పోయింది. క్రీం కలర్ శారీ, బ్లౌజ్ ధరించి జుట్టును ఫ్రీగా వదిలేసి.. తన అందాలతో మెస్మరైజ్ చేసింది. పరదా చాటున అందాలు అధరహో అనే రేంజ్ లో శ్రద్ధాదాస్ షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇకపోతే తన నెక్ ను ముత్యాలతో పొదిగిన చౌకర్తో ఫుల్ ఫిల్ చేయగా.. అదే ముత్యాలతో డిజైన్ చేసిన చేతి ఉంగరాలను ధరించి సింపుల్ లుక్ లో అందరి దృష్టిని ఆకట్టుకుంది శ్రద్ధదాస్ . తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు అభిమానులకు కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇకపోతే ఇంస్టాగ్రామ్ వేదికగా ఈమె షేర్ చేసిన ఫోటోలు చూసి అభిమానులు గార్జియస్ అని కామెంట్ చేస్తుంటే.. మరొకరు “సాధారణంగా నేను కామెంట్ చేయను.. కాకపోతే నీ అందాలు చూసి ఆగలేక కామెంట్ చేస్తున్నాను” అంటూ పెట్టారు. ఇంకొకరు అయితే” నీకు బాయ్ఫ్రెండ్ కావాలని ఉంది” అని ఇలా తమకు నచ్చిన విధంగా ఈమెపై ప్రశంసలు కురిపిస్తూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికైతే శ్రద్ధదాస్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. 1987 మార్చి 4న ముంబై మహారాష్ట్రలో శ్రద్ధదాస్ జన్మించింది. ఈమె తండ్రి వ్యాపారవేత్త కాగా తల్లి గృహిణి. వీరు పురూలియా నుండి ముంబై వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. ముంబైలోనే తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన ఈమె ముంబై విశ్వవిద్యాలయం నుండి జర్నలిస్ట్ రంగంలో డిగ్రీ పట్టా కూడా అందుకుంది. తొలిసారి 2008లో అల్లరి నరేష్ హీరోగా ఈశ్వర్ దర్శకత్వంలో వచ్చిన రొమాంటిక్ కామెడీ మూవీ సిద్దు ఫ్రం శ్రీకాకుళం సినిమా ద్వారా తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న శ్రద్ధాదాస్.. ఆ తర్వాత టార్గెట్, అధినేత , ఆర్య 2 , డార్లింగ్ , నాగవల్లి, ముగ్గురు , మొగుడు ఇలా పలు చిత్రాలలో నటించింది. ఇక తెలుగులోనే కాకుండా హిందీ, కన్నడ , మలయాళం లో కూడా నటించిన ఈమె.. ఒక వెబ్ సిరీస్ లో కూడా సందడి చేసింది.

# సంగారెడ్డి లో కార్మికుల కోసం అందుబాటులోకి రానున్న ఈఎస్ఐ డిస్పెన్సరీ

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి వినతి మేరకు ఈఎస్ఐ డిస్పెన్సరీ మంజూరు చేసిన మంత్రి వివేక్ వెంకట స్వామి**

**బై పాస్ రోడ్ లో ఎంపీడీఓ ఆఫీస్ పక్కన ఉన్న ఆర్ అండ్ బి క్వార్టర్స్ లో డిస్పెన్సరీ ఏర్పాటుకు నిర్ణయం**

**8 లక్షల రూపాయలు స్వంత నిధులతో ఆర్ అండ్ బి క్వార్టర్స్ కు మరమ్మతులు చేయిస్తున్న జగ్గారెడ్డి**

**ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయబోయే భవనాన్ని పరిశీలించిన జగ్గారెడ్డి**

**10 బెడ్స్, 20 మంది సిబ్బంది తో ఈఎస్ఐ త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.**



సంగారెడ్డి ప్రతినిధి మే 03 ( ప్రజా కలం):

సంగారెడ్డి చుట్టుపక్కల ఉన్న పరిశ్రమల కార్మికులకు ఈఎస్ఐ డిస్పెన్సరీ మరి కొద్ది రోజుల్లో అందుబాటులోకి రానుంది. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి వినతి మేరకు కార్మిక శాఖా మంత్రి వివేక్ వెంకట స్వామి సంగారెడ్డి పట్టణానికి ఈఎస్ఐ డిస్పెన్సరీ మంజూరు చేశారు. డిస్పెన్సరీ ఏర్పాటుకు కావాల్సిన భవనం కోసం జగ్గారెడ్డి, నిర్మల గత కలెక్టర్ ప్రావీణ్య ను కోరారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బై పాస్ రోడ్ లో ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న వినియోగం లో లేని ఆర్ అండ్ బి క్వార్టర్ ను కేటాయించారు. డిస్పెన్సరీ ఏర్పాటుకు అవసరమైన మరమ్మత్తుల కోసం జగ్గారెడ్డి 8 లక్షల రూపాయల తన స్వంత నిధుల ను అందించారు.

ప్రస్తుతం మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయి. జరుగుతున్న పనులను జగ్గారెడ్డి పరిశీలించారు. బెడ్స్ ఏర్పాటు కు, అవసరమైన ల్యాబ్, మెడిసిన్స్ ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. పక్కా భవనం ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సంగారెడ్డి పట్టణం లోనే డిస్పెన్సరీ ఏర్పాటు అవుతుండటం సంతోషకరం అని జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డి చుట్టుపక్కల పరిశ్రమ ల్లో పనిచేస్తున్న వేలాది కార్మికుల కు ఈ డిస్పెన్సరీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. మరమ్మత్తు పనులు సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసి , మంత్రులు వివేక్ వెంకట స్వామి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభం చేస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ నాయకులు జార్జ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# తలంబ్రాల పంపిణిలో రామకోటి రామరాజు సేవలు అమోఘం

**గజ్వేల్.ప్రముఖ జర్నలిస్ట్ వెంకటేష్**

**భద్రాచల తలంబ్రాలు, కల్యాణ వస్త్రాలు అందుకున్న వెంకటేష్**



గజ్వేల్:03 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటితో వడ్లను ఒలిచి అందించిన జర్నలిస్ట్ వెంకటేష్ కు తిరిగి ఆదివారం నాడు కల్యాణ వస్త్రాలను,ముత్యాల తలంబ్రాలను అందజేశారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్బంగా వెంకటేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ భద్రాచల రామయ్య సేవలో పాల్గొనడం మా అదృష్టం అన్నారు. సీతారాముల కళ్యానానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి 300కిలోల గోటి తలంబ్రాలు అంధించిన ఘనత రామకోటి రామరాజుదే అన్నారు. భక్తికి మెచ్చిన భద్రాచల దేవస్థానం 100కిలోల ముత్యాల తలంబ్రాలు రామకోటి రామరాజుకు అందజేయడం అభినందనీయం అన్నారు. గోటి తలంబ్రాల్లో పాల్గొన్న భక్తులకు తిరిగి తలంబ్రాలు ఉచితంగా అందివ్వడం శ్రమతో కూడుకున్న పని అయిన భక్తితో నిర్వహిస్తున్న రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం అన్నారు.

# చెత్త సేకరణ ప్రైవేటీకరణకు వ్యతిరేకం

**- లక్ష్మీ ప్రసన్న కాలనీవాసులు**



గజ్వేల్ :03 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లోని వివిధ కాలనీలలో చెత్త సేకరణ ప్రైవేటీకరణ చేయడం వ్యతిరేకించాలని తీర్మానాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగానే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డులో కాలనీవాసులు ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రైవేటీకరణ చెత్తను వ్యతిరేకిందామని తీర్మానం చేసి మున్సిపల్ అధికారులకు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు కాలనీ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ఇంటి పన్నులు,నల్ల బిల్లులు చెల్లిస్తున్న తమపై ప్రైవేటు చెత్త పేరిట భారం మోపేందుకు మున్సిపల్ పాలకవర్గం నిర్ణయం తీసుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఈ సమస్యపై కాలనీలో చర్చించినట్లు తీర్మానం చేసి ప్రైవేటు చెత్త సేకరణను వెనుకకు పంపాలని మున్సిపల్ పాలకవర్గానికి కోరారు. మున్సిపాలిటీలో ఉన్న ప్రభుత్వ చెత్త బండ్లను రిపేరు చేయించి వార్డులకు పంపాలని ఆయన అన్నారు. ఇటీవల సిరి క్లేన్ కాలనీ లో సైతం కాలనీవాసులు సమావేశమై ప్రైవేట్ పనులకు చెత్త ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. కౌన్సిల్ సభ్యు లు బొగ్గుల స్వప్న సురేష్ సమావేశానికి హాజరైనట్లు కాలనీవాసులు చెప్పారు. మున్సిపల్ పాల్గవర్గం ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ చెత్త బండ్లను కాలనీలకు పంపాలని కోరారు.

# జిపిఎల్ కంపెనీ వారిచే గౌరిదేవిపేటలో పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వైస్ ఎంపీపీ**

**- గౌరిదేవిపేటలో కేంద్రం ఏర్పాటుపై రైతుల హర్షం**




ఎటపాక , మే 03: ప్రజాకలం ప్రతినిధి

మండల పరిధిలోని పొగాకు రైతుల ఇబ్బందులను గుర్తించి గౌరిదేవిపేట గ్రామంలో జిపిఎల్ పొగాకు కంపెనీ వారు గౌరిదేవిపేట , గన్నవరం , నందిగామ గ్రామాల రైతుల సౌకర్యార్థం ఆదివారం నాడు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు , టిడిపి మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య , సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్ ఇటీవల ఎటపాక మండలంలోని పొగాకు రైతుల ఇబ్బందులను జిపిఎల్ కంపెనీ వారి దృష్టికి తీసుకెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో వారు సానుకూలంగా స్పందించి గౌరిదేవిపేటలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చినట్టుగా రైతుల పొగాకును కొనుగోలు చేశారు. దాంతో స్థానిక రైతులు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారంగా కంపెనీవారు చిన్న సన్నకారు రైతులు ఇబ్బందులకు గురికాకుండా గౌరిదేవిపేటలో ప్లాట్ఫారం ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయటం చాలా సంతోషంగా ఉందని , తాము 80 కిలోమీటర్ల దూరం వెళ్లి అదనపు ఖర్చులు పెట్టుకోకుండా సహకరించారని హర్షం వ్యక్తం చేశారు. అయితే ఈ కొనుగోలు కేంద్రాన్ని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పరిశీలించి టిడిపి పార్టీ తరఫున జిపిఎల్ కంపెనీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొత్తపెల్లి గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లి శాంతి బోనాలు

**-పులకరించిన పోచమ్మ తల్లి. -అంబరాన్నంటిన గ్రామ సంబరాలు**





(వరంగల్/ వర్ధన్నపేట) మే 03 ప్రజా కలం ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి శాంతి బోనాలు ఘనంగా నిర్వహించబడాయి. గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయి భక్తి, ఆనందాల మేళవింపుగా కార్యక్రమం సాగింది. కమ్మగొని సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ సునీత అధ్యక్షతన ఈ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ప్రతి ఇంటి నుంచి మహిళలు సంప్రదాయ బోనాలతో, కొబ్బరికాయలు, మంగళహారతులతో ఆలయానికి తరలివచ్చి తల్లికి బోనం సమర్పించారు. డప్పుల వాయిద్యాలు, జానపద గీతాలు, హారతుల మధ్య గ్రామ వీధులు భక్తి రసంతో మార్మోగాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ పాల్గొనడంతో గ్రామంలో సంబరాలు అంబరాన్నంటాయి.

ఈ సందర్భంగా కమ్మగొని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ సంప్రదాయం ప్రకారం ప్రతి ఇంటి నుంచి శాంతి బోనం సమర్పించడం ఆనందంగా ఉందన్నారు. తల్లి కృపతో గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని కోరుకున్నారు. రేపు ఉద్వాసన కార్యక్రమంతో పాటు శాంతి హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలంతా పెద్ద ఎత్తున హాజరై తల్లి ఆశీర్వాదాలు పొందాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్ దంపతులు, గ్రామ పెద్దలు, సర్పంచ్ సునీత, మహిళలు, యువకులు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. గ్రామంలో ఎక్కడ చూసినా భక్తి ఉత్సాహం తారాస్థాయికి చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఎటపాక వైఎస్ఆర్సిపి గ్రామ మరియు మండల స్థాయి కోర్ కమిటీ సమావేశం




ఎటపాక, మే 03 ప్రజాకలం ప్రతినిధి :

ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో సా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ( గ్రామ కమిటీ అధ్యక్షుడు) ఇంటి వద్ద వైఎస్ఆర్సిపి గ్రామ మరియు మండల స్థాయి కోర్ కమిటీ సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ప్రస్తుతం రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నికల పరిశీలకులు గుల్లా ఏడుకొండలు విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కొరకు గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వివిధ రకాల అనుబంధ కమిటీలు 7 నుంచి 10 రోజుల్లో లోపల పూర్తిచేయాలని తెలిపారు కావున మనం ప్రతి పంచాయతీ నుండి గ్రామ కమిటీ మరియు, సోషల్ మీడియా కమిటీ, యువజన విభాగం కమిటీ, రైతు విభాగం కమిటీ, మహిళా విభాగం కమిటీ, ఇలా ప్రతి విభాగం నుంచి ప్రతి పంచాయతీ నుంచి కమిటీ సభ్యులను ఏర్పాటు చేసి,, నివేదిక పంపాలని తెలిపారు. కమిటీలో ఉన్న సభ్యులకు వైఎస్ఆర్సిపి గుర్తింపు కార్డు మరియు, జగన్మోహన్ రెడ్డి గారి సంతకం తో కూడిన ఐడి కార్డు వస్తుందని తెలిపారు. అంతేకాకుండా ప్రతి గుర్తింపు కార్డు కలిగిన సభ్యుని యొక్క ఫోన్ నెంబర్ లింక్ అయి ఉండటం వలన జగన్మోహన్ రెడ్డి టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రతి కమిటీ సభ్యులతో కూడా మాట్లాడటం జరుగుతుంది తెలిపారు. అంతేకాకుండా కమిటీ సభ్యులందరూ కూడా కష్టపడి పని చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి జగన్మోహన్ రెడ్డి గారిని సీఎం గా చూడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు,,( పెద్దోడు) జెడ్పిటిసి ఉబ్బ సుస్మిత ఎంపీపీ కాకా కామేశ్వరి, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, రామలింగారెడ్డి, చిచ్చెడి మురళి, సవలం అమల మరియు బుద్ధ ఆదినారాయణ, తోట శశి కుమార్ కాకాని సురేష్, ముత్తి బోయిన రాము ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చిచ్చడి రామారావు , ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, వివిధ అనుబంధ కమిటీ విభాగాల సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# వర్ధన్నపేటలో కట్టె మైసమ్మ తల్లి పండుగకు శాశ్వత విద్యుత్ సౌకర్యం

**-చెరువు కట్టపై కరెంట్ పోల్స్ పనులకు కేఆర్ నాగరాజు శ్రీకారం.**

**-ప్రజల సౌకర్యాలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం. -కృతజ్ఞతలు తెలిపిన పట్టణ ప్రజలు.**

(వరంగల్ /వర్ధన్నపేట) మే 03 ప్రజా కలం ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని కోనారెడ్డిపేట చెరువు కట్టపై నిర్వహించే మైసమ్మ తల్లి పండుగకు శాశ్వత విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. పట్టణ ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి అనుమతులు పొందిన అనంతరం ఆదివారం కరెంట్ పోల్స్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే, ప్రజల సౌకర్యాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పండుగలు,

ఆధ్యాత్మిక కార్యక్రమాలు సజావుగా జరిగేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. గతంలో విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ ప్రాంతంలో ఇప్పుడు శాశ్వత లైన్ ఏర్పాటు కావడంతో పండుగ నిర్వహణ మరింత సులభతరం అవుతుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయానికి



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి--రాజేందర్, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, సునావత్ కమ్లి--కీమానాయక్, తిరుపల్లి వాణి--కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, నాయకులు ఈగ దామోదర్, మహమ్మద్ అఫ్సర్, బాబూలాల్, సుధీర్, కొండేటి సాంబయ్య, బాలకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, పోశాల వెంకన్న, రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయిలో 'ప్రజావాణి' కార్యక్రమం ప్రారంభం

**ప్రజలకు మరింత చేరువలో సేవలు: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్ మే 03 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఇకపై డివిజన్ స్థాయిలో కూడా నిర్వహించనున్నట్లు ఆదివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటన లో తెలిపారు. ఇందులో భాగంగా రేపటి (సోమవారం) నుండి నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం, భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. కలెక్టరేట్లో ఇప్పటికే నిర్వహిస్తున్న ప్రజావాణితో పాటు, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. డివిజన్ స్థాయి అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించి,



సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా కేంద్రానికి రాలేని మారుమూల గ్రామాల ప్రజలు తమ సమస్యలను స్థానికంగానే విన్నవించుకునే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. భూ భారతి, భూ వివాదాలు, విద్యా, వైద్యం, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతర పౌర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. అందిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com